

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -160 పేజీలు - 8 వెల ₹03/- గురువారం17 సెప్టెంబర్ 2026

సంస్కరణలను తీసుకువచ్చే
దిశగా చర్యలు

- దేశ పన్ను వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16రిపబ్లిక్ న్యూస్ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ పన్ను వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు సంస్కరణలను తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుని రావాల్సిన అవసరం ఉందని అన్నారు. పన్ను నిబంధనలలో మార్పుల కోసం వ్యక్తిగత ప్రయోజనాల ఆధారంగా కాకుండా వ్యవస్థకు ఉపయోగపడే రీతిలో విశ్లేషణాత్మక ప్రతిపాదనలతో ముందుకు రావాలని సూచించారు. బెంగళూరులో ఇంటర్నే షనల్ ట్యాక్స్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ ఫౌండేష న్ 8వ అంతర్జాతీయ సదస్సులో ఆమె పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ప్రసంగించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కొన్ని నిబంధనల వల్ల కొందరు పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు. అయినప్పటికీ.. ఈ నిబంధనలు పన్ను వ్యవస్థ సమర్థతను దెబ్బతీసేలా ఉంటే వాటిని తొలగించాలనే గళాన్ని వినిపించే వాళ్లు

మిగతా2లో...

రుణసేవలు లక్ష్యం చేరాలి



లక్ష్యాలు చేరకపోతే ఈ సమావేశాలెందుకు? : ఎస్ఎల్బీసీ సమావేశంలో చంద్రబాబు

236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్-ఎల్బీసీ) సమావేశం

రుణాల మంజూరులో కొన్ని బ్యాంకులు వెనుకబడటంపై సీఎం అసంతృప్తి

రుణాల చెల్లింపులో ఎస్హెచ్జీ మహిళలు దేశంలోనే నంబర్-1 అని ప్రశంస

పీఎం సూర్యఘర్ పథకానికి పెద్దఎత్తున రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి

కౌలు రైతులకు రుణసాయం పెంచాలని బ్యాంకులకు దిశానిర్దేశం



అమరావతి, సెప్టెంబర్ 16రిపబ్లిక్ న్యూస్ : రాష్ట్రంలోని అన్ని రంగాలను, వర్గాలను బలోపేతం చేసేలా రుణాలను అందించాలని, లక్ష్యాలను చేరుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. అమరావతిలో బుధవారం జరిగిన 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్బీసీ) సమావేశంలో **మిగతా2లో...**

ప్రైవేటుకు దీటుగా
సర్కారీ బడులు..

- నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్



చంద్రబాబు హయాంలో "రెడ్ బుక్ పాలన"

"రెడ్ బుక్ పాలన" అంతర్జాతీయ స్థాయికి చేరింది

ప్రజాస్వామ్యానికి నిజమైన ముప్పు మారింది

రాజకీయ కక్షసాధింపు కోసం ప్రభుత్వం మోసం?

రాష్ట్రం, దేశం యొక్క ప్రతిష్టను దిగజార్చేలా ఉంది

ఎక్స్ వేదికగా మాజీ సీఎం వైఎస్ జగన్ ట్వీట్




అమరావతి, సెప్టెంబర్ 16రిపబ్లిక్ న్యూస్ : ఏపీలో ఈ మధ్య సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వైఎస్సార్సీపీ నేతల పోస్టుల్ని పోలీసులు ఆయా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ కు మెయిల్స్ పెట్టి బ్లాక్ చేయిస్తున్నారు. ఇదే క్రమంలో తాజాగా వైసీపీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ పెట్టిన ఓ పోస్టును కూడా ఇలాగే పోలీసులు ఎక్స్ కు మెయిల్ పెట్టి బ్లాక్

మిగతా2లో...

22ఏ భూముల సమస్యలను
పరిష్కరిస్తాం

- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి





యూపీఐ లావాదేవీలు కస్టమర్లకు ఉచితమే..

- కొత్త ఎండీఆర్ విధానంపై ఫోన్పే సీఈఓ క్లారిటీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 16రిపబ్లిక్ న్యూస్ : యూపీఐ వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు ఉండవని ఫోన్పే సీఈఓ సమీర్ నిగమ్ స్పష్టం చేశారు. యూపీఐ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ఆర్థికంగా నిలకడగా కొనసాగించేందుకు కొత్త మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) **మిగతా2లో...**



పీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి 25,000

కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

51 లక్షల మంది లబ్ధి పొందే చాన్స్

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 16రిపబ్లిక్ న్యూస్ : దేశంలో పనిచేస్తున్న కోట్లాది మంది వేతన జీవులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన వార్త అందించింది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోకి వచ్చే సేవకుల వేతన పరిమితిని భారీగా పెంచుతూ కేంద్ర కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. **మిగతా2లో...**

విద్యుత్ శాఖలో ఉద్యోగుల
సంక్షేమానికి పెద్దపీట

కారుణ్య నియామకాల ద్వారా 389 మందికి ఉద్యోగాలు

నేడు 25 మందికి ఏపీసీపీడీసీఎల్లో ఉద్యోగ నియామకాలు

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్



'ఖాకీ' కొలువుకు వేళాయె..

2,050 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ

438 ఎస్ఐ.. 1569 కానిస్టేబుల్ పోస్టులు

ఫోరెన్సిక్ అసిస్టెంట్లు 43,

ఫైర్మన్లు 158, జైలు వార్డర్లు 171 కూడా

ఆన్లైన్లో దరఖాస్తులు.. త్వరలో షెడ్యూల్



అమరావతి, సెప్టెంబరు 16రిపబ్లిక్ న్యూస్

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రాష్ట్ర హోం శాఖలోని వివిధ విభాగాల్లో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. **మిగతా2లో...**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

రుణసేవలు లక్ష్యం చేరాలి

మొదటిపేజీ తరువాయి

ఆయన పాల్గొని, వివిధ అంశాలపై అధికారులకు, బ్యాంకర్లకు కీలక దిశానిర్దేశం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేనప్పుడు ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రయోజనం ఏముంటుందని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రుణాల మొత్తం గతంతో పోలిస్తే పెరిగినప్పటికీ, ఆశించిన స్థాయిలో మంజూరు జరగలేదు. కొన్ని బ్యాంకులు ఇంకా వెనుకబడే ఉన్నాయి. ఈ పరిస్థితి మారాలి" అని అన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యం ఉందని, ఇందుకు బ్యాంకులు పెద్దఎత్తున రుణాలు అందించి సహకరించాలని కోరారు.

స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు రుణాల చెల్లింపులో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు. "రుణాలు తీసుకున్న వారిలో 99 శాతానికి పైగా మహిళలు సకాలంలో తిరిగి చెల్లిస్తున్నారు. ఈ విషయంలో ఏపీ ఎస్‌హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలిచారు. కేవలం 0.67 శాతం మంది మాత్రమే చెల్లింపుల్లో విఫలమవుతున్నారు. వీరి నుంచి బకాయిలు వసూలు చేసేందుకు 'వన్ టైమ్ సెటిల్‌మెంట్' (ఓటీఎస్) విధానంపై ఆలోచించాలని బ్యాంకులకు సూచిస్తున్నాను" అని వివరించారు.రాష్ట్రంలో 15 శాతం ఆర్థిక వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే ఎల్‌నినో కారణంగా కొంత ఇబ్బందికర పరిస్థితి తలెత్తిందని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రతికూలతలను అధిగమించి ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా, రాష్ట్ర వ్యవసాయ రంగంలో కీలకమైన కౌలు రైతులకు రుణాలు సమృద్ధిగా అందించేందుకు బ్యాంకులు చొరవ చూపాలని ఆయన కోరారు.

ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు..

అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 16: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా నెల్లూరు నగరంలో మరో ముందడుగు పడింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అత్యంత ఆధునికంగా అభివృద్ధి చేసిన రెండు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన నెల్లూరు చేరుకోగా, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహా పలువురు జిల్లా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ముందుగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చెందిన వీపీఆర్ ఫౌండేషన్ అందించిన రూ. 8.3 కోట్ల ఆర్థిక సహకారంతో సమూలంగా ఆధునికీకరించిన ఆర్.ఎస్.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నూతన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో రెండు అంతస్తుల్లో నిర్మించిన ఈ పాఠశాలలో మొత్తం 43 తరగతి గదులను అందుబాటులోకి తెచ్చారు. డిజిటల్ బోధన కోసం ప్రతి గదిలో ఎల్ఈడీ స్క్రీన్లు, ఆధునిక బెంచీలు ఏర్పాటు చేశారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ప్రయోగాత్మక, సాంకేతిక విద్య అందించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లను సిద్ధం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆర్ట్, మ్యూజిక్, డ్యాన్స్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేయడం విశేషం. చదువుతో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తూ పాఠశాలలో ఎకరం విస్తీర్ణంలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సింథటిక్ కోర్టును, అవుట్‌డోర్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అనంతరం మూలపేట 39వ డివిజన్‌లో రూ. 13.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించిన దేవిరెడ్డి శారద (డీఎస్ఆర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను కూడా లోకేశ్ ప్రారంభించారు. పాఠశాలల ప్రారంభోత్సవం అనంతరం, ఆర్.ఎస్.ఆర్. పాఠశాల పనితీరుపై ప్రధానోపాధ్యాయుడు, ఇతర అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. కేవలం భవనాలు నిర్మిస్తే సరిపోదని, విద్యా ప్రమాణాలు, ఫలితాలు కూడా మెరుగుపడాలని స్పష్టం చేశారు. గతేడాది పదో తరగతిలో కేవలం 60.19 శాతం ఉత్తీర్ణత మాత్రమే నమోదవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు, ఎన్‌రోల్‌మెంట్ ఎందుకు తగ్గుతున్నాయని ఆరా తీశారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

చంద్రబాబు హయాంలో "రెడ్ బుక్ పాలన"

(మొదటి పేజీ తరువాయి)

చేయించారు. ఇంత వరకూ బాగానే ఉన్నా.. ఈ మెయిల్ లో వారు తమను తాము అమెరికా ఫెడరల్ దర్యాప్తు సంస్థ గా అభివర్ణించుకున్నారు. దీనిపై వైసీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ మాజీ సీఎం వైఎస్ జగన్ ఇవాళ ఎక్స్ లో ట్వీట్ చేశారు. చంద్రబాబు హయాంలో "రెడ్ బుక్ పాలన" అంతర్జాతీయ స్థాయికి చేరిందని, ఇప్పుడు ఏకంగా ఆంధ్రప్రదేశ్ పోలీసులే ఎఫ్బీఐగా అవతారం ఎత్తారని, ఇది నకిలీ గుర్తింపు మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి నిజమైన ముప్పు కూడా అని జగన్ విమర్శించారు. చంద్రబాబు గారూ, ఇది నిజమైన పోలీసింగ్ విధానమా లేక రాజకీయ కక్షసాధింపు కోసం ప్రభుత్వం చేస్తున్న మోసమా? అని ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా ఉన్న పోస్టులను తొలగించాలని కోరేటప్పుడు, మీ పోలీసు యంత్రాంగం తమను తాము అమెరికాకు చెందిన 'ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్' గా చెప్పుకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇది మన రాష్ట్రం, దేశం యొక్క ప్రతిష్టను దిగజార్చేలా ఉందన్నారు. పోస్టులను తొలగించాలన్న అభ్యర్థన ఖీఎఫ్బీఐ నుండి కాకుండా, అధికారిక ఆంధ్రప్రదేశ్ పోలీసు ఈమెయిల్ అడ్రస్ నుండే వచ్చిందని ఎక్స్ ధృవీకరించిందని పేర్కొన్నారు. అయినా ఆ అధికారి పంపిన సంస్థ పేరుగా ఎఫ్బీఐని పేర్కొన్నారన్నారు. ఈ తొలగింపు అభ్యర్థనను ఎవరు ఆదేశించారు? ఎఫ్బీఐ గుర్తింపును ఎందుకు దుర్వినియోగం చేశారు? మీ ప్రభుత్వంపై ప్రశ్నలు సంధిస్తున్న గొంతులను అణచివేయడానికి ఎక్స్ సంస్థను తప్పుదోవ పట్టించడానికి ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమా? అని ప్రశ్నించారు. నెరవేరని 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' హామీలు, డీఎస్సీ స్కాం, అమరావతి దోపిడీ, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలు , వేధింపులు వంటి అంశాలే ఇందుకు కారణమన్నారు. పోలీసు యూనిఫాం అనేది చట్టాన్ని రక్షించడానికి ఉద్దేశించినదని, మీ రాజకీయ సెన్సార్‌షిప్‌ను అమలు చేయడానికి కాదని జగన్ గుర్తుచేశారు. రాజకీయ కారణాలతో పోస్టులను తొలగించే చర్యలో విదేశీ దర్యాప్తు సంస్థ పేరును లాగడం ఆంధ్రప్రదేశ్ పరువు తీయడమే కాకుండా, పోలీసు వ్యవస్థ విశ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. విమర్శకుల గొంతు నొక్కడానికి వెచ్చిస్తున్న శక్తిని, 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' హామీలను నెరవేర్చడానికి ఉపయోగించాలన్నారు. కరువు పరిస్థితుల్లో రైతులకు అండగా నిలవడం, నిజమైన ఉద్యోగాలను కల్పించడం, అభివృద్ధిని వేగవంతం చేయడం, ప్రజలకు నిజంగా అవసరమైన సమస్యలను పరిష్కరించడం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియా కాలంలో, కట్టుకథలు లేదా తప్పుడు ప్రచారాల వెనుక దాక్కోవడం అసాధ్యమన్నారు. ఈ ప్రభుత్వం తన పనితీరుపై నమ్మకంతో ఉంటే, విమర్శలకు సెన్సార్‌షిప్, వేధింపులతో కాకుండా, సమర్థవంతమైన పనితీరు , పారదర్శకతతో సమాధానం ఇవ్వాలని జగన్ సూచించారు.

పీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి 25,000

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు నెలకు రూ. 15,000 ఉన్న ఈ పీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితిని ఏకంగా రూ. 25,000కు పెంచుతూ కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన బిల్లుకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ సంచలన నిర్ణయాన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియా సమావేశంలో వివరంగా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో దేశవ్యాప్తంగా సుమారు 51 లక్షల మంది ఉద్యోగులకు నేరుగా లబ్ధి చేకూరనుందని ఆయన తెలిపారు. ఈ సామాజిక భద్రతా పథకం విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం తరఫున రూ. 11,339 కోట్ల నిధులను ఖర్చు చేయబోతోంది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 17 నుంచే అమలులోకి రానుంది. గతంలో 2004 నుంచి 2014 వరకు పీఎఫ్ వేతన పరిమితి ఎలాంటి మార్పూ లేకుండా కొనసాగింది. అనంతరం సెప్టెంబర్ 2014లో దీనిని రూ. 15,000కు పెంచారు. దాదాపు దశాబ్ద కాలం తర్వాత మళ్లీ ఇప్పుడు రూ. 25,000కు పెంచడం విశేషం. అనేక రాష్ట్రాల్లో కనీస వేతనాలు ఇప్పటికే రూ. 15,000 కంటే దాటిపోయిన నేపథ్యంలో 2014 పరిమితి కాలం చెల్లినదైందని, అందుకే సమగ్ర సంప్రదింపుల తర్వాత ఈ సీలింగ్‌ను రూ. 25 వేలకు పెంచినట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రూ. 15,000 కంటే ఎక్కువ జీతంతో కొత్తగా ఉద్యోగంలో చేరే చాలామందికి పీఎఫ్, పెన్షన్, సంబంధిత బీమా రక్షణ లభించేది కాదు. తాజాగా వేతన సీలింగ్‌ను రూ. 25,000కి పెంచడం వల్ల రూ. 15,000 నుంచి రూ. 25,000 మధ్య సంపాదించే మధ్యతరగతి ఉద్యోగులందరూ ఇకపై చట్టబద్ధంగా ఈపీఎఫ్ పరిధిలోకి వస్తారు. ఇది ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్లను పెంచడమే కాకుండా, ప్రైవేటు సంస్థల యాజమాన్యాలకు తమ సిబ్బందికి మెరుగైన సామాజిక భద్రత కల్పించేందుకు ఉపయోగపడుతుంది.

పిటిషన్లకు విచారణార్హత లేదు... వివేకా హత్య కేసులో సీబీఐ కోర్టు వెల్లడి

అమరావతిసెప్టెంబర్ 16రిపబ్లిక్ న్యూస్ :మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో నాంపల్లిలోని ప్రత్యేక సీబీఐ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. తమపై నమోదైన తీవ్ర అభియోగాల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ ప్రధాన నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లను న్యాయస్థానం నిర్ద్వంద్వంగా కొట్టివేసింది. కేసులో ఏ1 ఎర్ర గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్ రెడ్డి, ఏ6 గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు డిశ్చార్జ్ పిటిషన్లను సమగ్రంగా విచారించిన కోర్టు, వాటికి ఎలాంటి విచారణార్హత లేదని తేల్చిచెప్పింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లు, సాంకేతిక ఆధారాలు, సమర్పించిన సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... నిందితులపై ఉన్న అభియోగాలు విచారణకు అర్హమైనవేనని స్పష్టం చేసింది.

జీరం ఘాటీ నరమేధం కేసులో మరణశిక్ష

- 10 మంది మావోయిస్టులకు శిక్ష విధిస్తూ చారిత్రక తీర్పు

బస్తర్, సెప్టెంబర్ 16రిపబ్లిక్ న్యూస్ : ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా జీరం ఘాటీ వద్ద 2013లో కాంగ్రెస్ 'పరివర్తన్ యాత్ర' కాన్వాయ్‌పై దాడి చేసిన మావోయిస్టులు 29 మందిని అతి దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. తాజాగా, ఈ దాడి కేసులో జగదల్‌పూర్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం కీలకమైన తీర్పును వెలువరించింది.

ఈ కేసులో దోషులుగా తేలిన మొత్తం 10 మంది మావోయిస్టులకు మరణశిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2013లో జీరం ఘాటీ అటవీ ప్రాంతంలో సుమారు 150 మందికి పైగా మావోయిస్టులు జరిపిన ఆకస్మిక దాడిలో ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అగ్రనాయకత్వం తుడుచుపెట్టుకుపోయింది. ఈ దారుణ నరమేధంలో కేంద్ర మాజీ మంత్రి విద్యాచరణ్ శుక్లా, నాటి పీసీసీ అధ్యక్షుడు నంద్ కుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేష్ పటేల్, 'సల్వా జుడుం' వ్యవస్థాపకుడు మహేంద్ర కర్మా సహా మొత్తం 29 మంది ప్రాణాలు కోల్పోయారు. దోషులపై భారత శిక్షా స్మృతిలోని హత్య, కుట్ర సెక్షన్లతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఎన్ఐఏ కోర్టు ఈ కఠిన శిక్షను ఖరారు చేసింది.

సంస్కరణలను తీసుకువచ్చే దిశగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు అవసరం అయ్యారని వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, పన్నుల వసూళ్ల రంగానికి దీర్ఘకాలి కంగా ప్రయోజనం చేకూర్చే అంశాలపైనే ప్రతి ఒక్కరూ ప్రధానంగా దృష్టి సారించాలని నిర్మల సీతారామన్ చెప్పారు. పన్ను నిబంధనల సవరణలపై ప్రతిపాదనలు చేసేటప్పుడు పూర్తి సమాచారంతో కూడిన నివేదికలను సమర్పించాలని కోరారు. ఏదైనా నిబంధన వల్ల పన్ను చెల్లింపుదారులపై అదనపు భారం పడుతుంటే, దాని వల్ల ఎంతమంది ప్రభావితమవుతున్నారు, ఎంత సమయం, వ్యయం వృథా అవుతుందనే వివరాలను గణాంకాలతో సహా నిరూపించాలని కోరారు. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటో కూడా ప్రతిపాదించాలని, ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఆదాయంపై పడే ప్రభావాన్ని నిశితంగా అంచనా వేయాలని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. వీటి వల్ల ఎవరికి ప్రయోజనం కలుగుతుంది, పన్ను పరిధి ఏ మేరకు ప్రభావితమవుతుంది, పన్నుల నిర్వహణపై ఎలాంటి ఫలితాలు ఉంటాయనే విషయాన్ని సమగ్రంగా విశ్లేషించడం ఎంతైనా అవసరమని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పన్ను విధానాలను సరళీకరిస్తూనే, దేశ ఆర్థిక వృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటోందని గుర్తుచేశారు. నిబంధనల మార్పు ఒక వర్గానికి మాత్రమే కాకుండా, మొత్తం ఆర్థిక రంగానికి మేలు చేసేలా ఉన్నప్పుడే నిజమైన సంస్కరణలు సాధ్యమవుతాయని అభిప్రాయపడ్డారు. పన్నుల పరిధిని విస్తృతం చేస్తూనే, విధానపరమైన అడ్డంకులను తొలగించడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

22ఏ భూముల సమస్యలను పరిష్కరిస్తాం

హైదరాబాద్:రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16: 22ఏ భూముల అంశంపై గతంలోనూ తప్పుగా చేర్చిన భూములను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని అసెంబ్లీలో సీఎం హమీ ఇచ్చారు. అలాగే చరిత్ర కొంతమందిని ఎప్పుడూ క్షమించదని సీఎం వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన తప్పిదాలపై చర్చ జరిగితేనే భవిష్యత్తులో వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అయితే ప్రతిపక్షం గతంలో జరిగిన తప్పిదాలపై చర్చించేందుకు సిద్ధంగా లేక సభ నుంచి బయటకు వెళ్లిందని విమర్శించారు. నిషేధిత భూములు, ప్రభుత్వ భూములకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. 22ఏ భూముల విషయంలో ప్రజల్లో ఉన్న ఆందో ళనలను దృష్టిలో పెట్టుకుని వాస్తవాలను సభ వేదికగా వివరించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను కూడా చర్చలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

యూపీఐ లావాదేవీలు కస్టమర్లకు ఉచితమే..

(మొదటి పేజీ తరువాయి)

విధానం అవసరమని చెప్పారు. ఈ విధానం వల్ల కస్టమర్లపై అదనపు భారం పడదన్నారు. ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సమీర్ నిగమ్ ఈ వివరాలు వెల్లడించారు. వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే చెల్లింపులతో పాటు వ్యక్తి నుంచి వ్యాపారికి చేసే చెల్లింపులు కూడా వినియోగదారులకు ఉచితంగానే ఉంటాయని చెప్పారు. ఎండీఆర్ చెల్లించే వ్యాపారులు ఆ మొత్తాన్ని కస్టమర్లపై వేయడానికి అనుమతి ఉండదన్నారు. వార్షిక టర్నోవర్ రూ.లక్ష కంటే తక్కువగా ఉన్న చిన్న వ్యాపారులు ఎండీఆర్ పరిధిలోకి రారని నిగమ్ తెలిపారు. పెద్ద దుకాణాల్లో జరిగే లావాదేవీల్లో 96 శాతం రూ.2 వేల కంటే తక్కువ మొత్తానివేనని చెప్పారు. వీటిపై ఎలాంటి ఛార్జీ ఉండదన్నారు. రూ.2 వేలకుపైగా జరిగే లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్‌ను వ్యాపారులే చెల్లిస్తారని వివరించారు. ఈ ఎండీఆర్ ద్వారా వచ్చే ఆదాయాన్ని యూపీఐ వ్యవస్థలో పెట్టుబడులకు ఉపయోగించవచ్చని నిగమ్ తెలిపారు. యూపీఐ మౌలిక సదుపాయాలను కొనసాగించేందుకే పరిశ్రమకు ఏటా కనీసం రూ.10 వేల కోట్ల నుంచి రూ.12 వేల కోట్ల వరకు ఖర్చవుతోందన్నారు. కేవైసీ, సైబర్ భద్రత, మోసాల నివారణ, చార్జ్‌బ్యాక్‌లు, మూలధన వ్యయం వంటి వాటికీ భారీగా ఖర్చవుతుందని చెప్పారు. యూపీఐ కొత్త ఆదాయ విధానం వల్ల ఫిన్‌టెక్ సంస్థలు మార్కెటింగ్, ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధిపై మరింత పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుందని నిగమ్ పేర్కొన్నారు. 2020 నాటికి యూపీఐ వినియోగదారులు దాదాపు 20 కోట్ల మంది ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 50-55 కోట్లకు చేరిందని తెలిపారు.

విద్యుత్ శాఖలో ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

విజయవాడ,రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16: రాష్ట్రంలో విద్యుత్ శాఖ ఉద్యోగుల సంక్షేమం, యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యుత్ రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. స్థానిక గుణదలలోని ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ల్లో కారుణ్య నియామక ఉత్తర్వులు అందించే ప్రదాన కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో చేపడుతున్న వివిధ ఉద్యోగ, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కారుణ్య నియామకాల ద్వారా 389 మందికి ఉద్యోగాలు కారుణ్య నియామకాల కింద తాజాగా 25 మంది ఉద్యోగార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రాన్స్ కో, జెన్కో, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ సంస్థల్లో ఇప్పటివరకు మొత్తం 389 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు.మరణించిన విద్యుత్ శాఖ ఉద్యోగుల కుటుంబాల్లో వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగి పిల్లలు చిన్న వయస్సులో ఉన్నా, అర్హత కలిగిన వయస్సుకు వచ్చినా వారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన మరో 35 నుంచి 45 మందికి కట్‌ఆఫ్ తేదీని నిర్ణయించి ప్రత్యేకంగా పరిగణించి వారికి ఉద్యోగాలు కల్పించేందుకు అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.629 ఏఈ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించాం త్వరలో ఫలితాలు అందిస్తామని, విద్యుత్ శాఖలోని అన్ని విభాగాలను కలిపి 629 అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఇ) పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించామని మంత్రి తెలిపారు.త్వరలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నియామక ప్రక్రియను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు విద్యుత్ శాఖ ఉద్యోగులకు మూడు డిఏ లు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

'ఖాకీ' కొలువుకు వేళాయె..

హోం శాఖలోని కీలకమైన పోలీసు విభాగంతో పాటు అగ్నిమాపక, జైళ్ల శాఖలో 2,050 పోస్టుల భర్తీకి ఏపీ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఏపీఎస్ఎల్‌పీఆర్‌బీ) బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో 438 ఎస్ఐ పోస్టులతో పాటు 1,569 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఉన్నాయి. విభాగాల వారీగా.. 253 ఎస్ఐ పోస్టులు, ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో 116, ఎస్పీఎఫ్‌లో 9, కమ్యూనికేషన్‌లో 50, పీటీవోలో 10ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొంది.

అదేవిధంగా సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 542, ఆర్మ్‌డ్ రిజర్వ్ 285, అగ్నిమాపక శాఖలో 158 ఉద్యోగ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నారు. జైళ్ల శాఖలో 171 వార్డెన్ పోస్టులు భర్తీ చేస్తుండగా వీరిలో పురుషులు 150, మహిళలకు 21 పోస్టులు కేటాయించారు. పోలీసు కానిస్టేబుల్ కమ్యూనికేషన్ విభాగంలో 200 పోస్టులు, పీటీవోలో 198 డ్రైవర్, 15 మెకానిక్ ఉద్యోగాల భర్తీ జరగనుంది. సైంటిఫిక్ విభాగంలో ఫిజికల్, కెమికల్, బయాలజీ విభాగాలకు సంబంధించి 43 అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు రిక్రూట్‌మెంట్ బోర్డు వివరించింది.

సివిల్, ఏఆర్, పోలీసు ట్రాన్స్‌పోర్ట్, ఎస్పీఎఫ్‌లలో ఎస్ఐ పోస్టులకు కనీస విద్యార్హత డిగ్రీ కాగా వయసు 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్ల సడలింపు లభిస్తుంది. ఈ పోస్టులకు ప్రాథమిక రాత పరీక్షతో పాటు దేహదారుఢ్య, శారీరక సామర్థ్య, తుది రాత పరీక్షలు ఉంటాయి. అదే విధంగా పీటీవో, కమ్యూనికేషన్ విభాగాల్లో ఎస్ఐ పోస్టులకు రాత పరీక్ష ఉండదు.సివిల్, ఏఆర్ విభాగాల్లో కానిస్టేబుల్ పోస్టులకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ కాగా వయో పరిమితి 18నుంచి 24ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన వారికి ఐదేళ్ల సడలింపు ఉంటుంది. విద్యార్హత పదో తరగతి పాసై, ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన వారు అర్హులు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

పాణ్యం మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిఐటియు డిమాండ్



పాణ్యం ప్రతినిధి సెప్టెంబర్ 16, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)

పాణ్యం మండలంలో సాధారణ వర్షపాతం కంటే 53 శాతం తక్కువగా వర్షపాతం నమోదు అయినది. ఖరీఫ్ సీజన్ లో సాగు చేయాల్సిన పంటలు విస్తీర్ణం కంటే తక్కువగా సాగు అయినది. మండలంలోని రైతులు జూన్ ,జులైవేసిన పంటలుప్రధానంగా, మొక్కజొన్న ,మినుము, పత్తి లాంటి మెట్టపైర్లు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడకపోవడం వల్ల పంటలు అన్ని పూర్తిగా ఎండిపోయాయి. పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. ఒక్కొక్క ఎకరా పైన 20 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టినదంతా నష్టపోయారూ. కౌలు రైతులు అదనంగా ముందస్తు కౌలు చెల్లించి నష్టపోయినారు. వర్షాలు లేకపోవడంతో పొలాలన్నీ ఎక్కువ భాగంబీడు భూములుగా ఉండటం వల్ల వ్యవసాయకూలీలకు పనులు దొరకడం కష్టంగా ఉన్నది. పశువులకుమేత కూడా దొరకడం కష్టమవుతున్నది.కావున తమరు పాణ్యం మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి, సహాయక చర్యలు అమలు చేయాల్సిందిగా, రైతుల,కౌలు రైతుల పంట రుణాలను రద్దు చేయవలసిందిగా కోరుచున్నాము. అలాగే రైతులందరికీ ఉచిత పంటల బీమా అమలు చేసి పరిహారం ఇప్పించవలసిందిగా కోరుచున్నాము. అన్ని గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని, ఉచితంగా కరువు కూపన్లు పంపిణీ చేసి బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని, పశువుల మేత మరియు త్రాగు నీటి కొరత లేకుండా చేయాలనీ కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ప్రసాదు కేజే శ్రీనివాసరావు కాశీం దేవరాజు మండల కార్యదర్శి కె భాస్కర్ పాల్గొన్నారు

జర్నలిస్టులపై కేసులు.. వెనక్కి తీసుకోవాలి

ఐ న్యూస్ జర్నలిస్టుల అరెస్టును ఖండించిన కర్నూలు జేఏసీ.. మీడియా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16)

ఐ న్యూస్‌కు చెందిన జర్నలిస్టులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేసి, అరెస్టయిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని కర్నూలు జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. జర్నలిస్టులపై కేసులు నమోదు చేసి వారి గొంతును అణిచివేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించింది.

కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం కర్నూలు జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ సత్తెన్న మాట్లాడుతూ.. ఐ న్యూస్ జర్నలిస్టులపై కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ న్యాయశాఖ మంత్రిపై ఆరోపణలు చేశారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం సరికాదని అన్నారు.

నిరసనకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.మోహన్ రెడ్డి, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణ రెడ్డి, బీసీవై పార్టీ జిల్లా నాయకుడు వరుణ్ కుమార్ యాదవ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, కార్యదర్శి నగేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాసులు, ఆలిండియా లాయర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, కార్యదర్శి బి.ఆజాద్, సీనియర్ న్యాయవాది జనార్దన్ తదితరులు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయులపై కేసులు నమోదు





చేయడం ప్రజాస్వామ్యంలో ఆందోళన కలిగించే పరిణామమన్నారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలనలోని లోపాలను, ప్రజా సమస్యలను ప్రశ్నించడం మీడియా బాధ్యతలో భాగమని తెలిపారు.

జర్నలిస్టులను కేసులతో భయపెట్టే పరిస్థితి ఏర్పడకూడదని, పాత్రికేయులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, మీడియా స్వేచ్ఛను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఐ న్యూస్ జర్నలిస్టులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేసి, అరెస్టయిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

న్యాయశాఖ మంత్రిపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందించి ప్రజలకు వివరణ ఇవ్వాలని వక్తలు కోరారు. అవసరమైతే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరిన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఎం.బీసన్న, సీపీఐ నాయకులు రామాంజనేయులు గౌడ్, దావీదు, కర్నూలు జిల్లా జర్నలిస్టు సంఘాల నాయకులు నీలం సత్యనారాయణ, గిలిగిత్త విజయ్ కుమార్, నాగరాజు గౌడ్, రామకృష్ణ, మద్దిలేటి, వి.విజయ్ కుమార్, తో పాటు వివిధ ఛానళ్ల కెమెరామెన్లు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జేపసీ ప్రధాన డిమాండ్లు: ఐ న్యూస్ జర్నలిస్టులపై నమోదైన కేసులను ఎత్తివేయడం, అరెస్టయిన జర్నలిస్టులను విడుదల చేయడం, జర్నలిస్టులపై ఒత్తిళ్లు, వేధింపులు లేకుండా చర్యలు తీసుకోవడం, మీడియా స్వేచ్ఛను మరియు పాత్రికేయుల హక్కులను పరిరక్షించడం.

గణేష్ మండప నిర్వాహకుల ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు





హాజరైన డి యస్ పి శ్రీనివాసరావు

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ పట్టణం లోని గణేష్ మండపాల నిర్వాహకులు గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని ఆళ్లగడ్డ పట్టణం కోవెలకుంట్ల రోడ్డులో వున్న సురేంద్ర సెల్ పాయింట్ వద్ద ఆళ్లగడ్డ పోలీస్ వారి పర్యవేక్షణ లో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ రక్త దాన శిబిరానికి ఆళ్లగడ్డ డి యస్ పి శ్రీవాసరావు హాజరై రక్త దాతలకు సర్టిఫికెట్స్ అందించారు. పట్టణ సి ఐ జి.నాగరాజారావుఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని రెడ్ క్రాస్ బృందం పర్యవేక్షణ లో ఈ కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా డి యస్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్త దానం చేయడం ఎంతో మంచిదని, ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని రక్త దానం చేసి ప్రాణ దాతలు గా నిలవాలని ప్రతి 6 నెలలకు ఒక సారి రక్త దానం చేయొచ్చు అని కావున ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని కోరారు. ఈ రక్త దాన శిబిరం లో ఆళ్లగడ్డ పట్టణ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు అమీర్ బాషా, సురేంద్ర సెల్ పాయింట్ యజమాని సురేంద్ర, రక్త దాతలు పాల్గొన్నారు.

మండల రెవెన్యూ సహాయకుల సమస్యలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బరగోడ్ల హుస్సేన్ బాషా



ఆళ్లగడ్డ సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయం ముందు మండల, గ్రామ రెవిన్యూ సహాయకులు రాష్ట్ర రెవిన్యూ సహాయకుల పిలుపు మేరకు నిరవధిక నిరాహార దీక్షలో పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్రం తరహాలో పేస్కెల్ ఇవ్వాలని, తమలో అర్హులైన వి ఆర్ ఏ లకు ప్రమోషన్ ఇవ్వాలని, నామిన్ పని చేస్తున్న వి ఆర్ ఏ లను అందరిని రెగ్యులర్ చేయాలనే డిమాండ్ల తో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు ఆళ్లగడ్డ మండల రెవెన్యూ సహాయకులు (తలారీలు) తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ తరపున బరగోడ్ల హుస్సేన్ బాషా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా బరగోడ్ల హుస్సేన్ బాషా మాట్లాడుతూ తలారీలు గ్రామస్థాయిలో ప్రజలకు, రెవెన్యూ శాఖకు మధ్య వారధిగా పనిచేస్తూ కీలకమైన సేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు.తలారీలు ముందుకు తెచ్చిన పేస్కేల్, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు, విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేయడం వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించాలని ఆయన కోరారు.ఆళ్లగడ్డ మండల రెవెన్యూ సహాయకులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి కాంగ్రెస్ పార్టీ తరపున మా పూర్తి మద్దతు ఉంటుంది అని వారి సమస్యల పరిష్కారం కోసం వారికి ఎల్లప్పుడూ అండగా నిలబడతాంఅని వారి గొంతును సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మా వంతు కృషి చేస్తాం అని బరగోడ్ల హుస్సేన్ బాషా హామీ ఇచ్చారు.

ఓజోన్ పొర పరిరక్షణ మనందరి బాధ్యత

విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలి





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16)

క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. భారతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓజోన్ పొర పరిరక్షణ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. ఎం. భారతి మాట్లాడుతూ.. భూమిని హానికరమైన అతినీలలోహిత (యూవీ) కిరణాల నుంచి రక్షించడంలో ఓజోన్ పొర కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఓజోన్ పొర సంరక్షణకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. జె. కల్పన మాట్లాడుతూ.. ఓజోన్ పొర క్షీణతకు కారణాలు, దాని వల్ల కలిగే దుష్ప్రభావాలు, నివారణ చర్యలను విద్యార్థులకు వివరించారు. ఓజోన్ పొర పరిరక్షణ కోసం మాంట్రియల్ ప్రోటోకాల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా చేపట్టిన చర్యలను వివరించారు. నిత్య జీవితంలో పర్యావరణహిత అలవాట్లను అలవరచుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఓజోన్ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఓజోన్ పొర సంరక్షణకు సంబంధించిన నినాదాలు చేశారు. ఓజోన్ పొరను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. రామిరెడ్డి, డా. ప్రసాద్ గుప్తా, డా. ప్రభావతి, డా. ప్రవంతి, డా. సుధారాణి, డా. సుధాకర్ రెడ్డి, డా. షాహీన్, డా. వైష్ణవి, డా. శ్రీహరి తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

సిరువెళ్లలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ తాలూకా సిరువెళ్ల మండలం లో జరిగిన పలు గ్రామాల్లో జరుగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాలను జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడి నిమజ్జన కార్యక్రమాల నిర్వహణ, స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు జరిగేలా పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.నిమజ్జన కార్యక్రమాల్లో పోలీసుల సూచనలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే నిమజ్జన కార్యక్రమాల్లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుచోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యంఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు సిరివెళ్ల ఇన్స్పెక్టర్ రాము గోస్పాడు సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలకు, 28 పోలింగ్ కేంద్రాలు- ఎంపీడీవో అల్లాబకాస్





చిప్పగిరి, సెప్టెంబర్, 16,(రిపబ్లిక్ న్యూస్)

రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల పోలింగ్ స్టేషన్ల జాబితా పై రాజకీయ పార్టీ నాయకులకు సమావేశం మండల కార్యాలయంలో ఎంపీడీవో అల్లా బకాష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు సంబంధించిన రాజకీయ పార్టీ నాయకులకు ఎన్నికల పోలింగ్ స్టేషన్లో జాబితాలపై పూర్తి వివరణతో కూడిన సారాంశాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అల్లా బకాష్ మాట్లాడుతూ మన మండలంలోని 10 ఎంపీటీసీల కు గాను 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిపై మీ రాజకీయ పార్టీ నాయకులకు ఏవైనా సందేహాలు ఉన్న వాటిని మా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే సంబంధిత ఎన్నికల కమిషన్ అధికారులకు, జిల్లా కలెక్టర్కు సమాచారం తెలియజేస్తామన్నారు. జాబితాలో ఉన్న పలు సూచనలను నాయకులకు చదివి వినిపించారు. టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి ఏరూరు మీనాక్షి నాయుడు, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, టిడిపి కన్వీనర్ కొండ పురుషోత్తం వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జుటూరు మారయ్య, వైసీపీ కన్వీనర్ మల్లికార్జున బిజెపి నుంచి అరసర్ల గోపాల్, జనసేన నాయకులు శివ, షేక్షావలి, మాజీ సర్పంచ్ చిప్పగిరి గోవిందన్న టిడిపి, వైసిపి పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

నగరడోన గ్రామంలో భక్తిశ్రద్ధలతో గణనాథుని కి వీడ్కోలు





చిప్పగిరి, సెప్టెంబర్, 16, (రిపబ్లిక్ న్యూస్) చిప్పగిరి మండలం, నగరడోన గ్రామంలో బుధవారం భక్తిశ్రద్ధలతో గణనాథుని కి వీడ్కోలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు, గణనాథుని కి మూడు రోజులుగా గ్రామంలో భజన కార్యక్రమం మండపాల వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు, భక్తులు డప్పు చెప్పులు నృత్యాలు మంగళ వాయిద్యాల మధ్య శోభాయాత్ర నిర్వహించారు, యువత ఉత్సాహంగా నిమజ్జనం లో పాల్గొన్నారు, విగ్రహాల ముందు చిన్న పిల్లలు యువకులు సంతోషంగా డాన్స్ చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బెదిరింపుల కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మహానంది





చిప్పగిరి సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్) కుందనగుర్తి గ్రామానికి చెందిన మాల ఆనంద్‌ను టీడీపీ కన్వీనర్ పురుషోత్తం అక్క కుమారుడు బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మహానంది తెలిపారు. ఈ మేరకు ఆనంద్‌ను పరామర్శించిన ఆయన, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహానంది మాట్లాడుతూ.. ఎవరినైనా బెదిరింపులకు గురిచేయడం సరికాదన్నారు. బాధితుడికి న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. బెదిరింపులకు పాల్పడిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆనంద్‌కు రక్షణ కల్పించాలని కోరారు.అయితే ఘటనపై చిప్పగిరి ఎస్ఐ నరసింహులు వివరణ ఇస్తూ.. వారు ఆనంద్‌ను ఢీకొట్టలేదని, నువ్వే వారిని ఢీకొట్టావని ఆనంద్‌పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇరువర్గాల ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
బాధితుడికి న్యాయం జరిగేలా పోలీసులు సమగ్రంగా విచారణ చేపట్టాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి న్యాయం చేయాలని మహానంది కోరారు మాల మహానాడు నాయకులు రవికుమార్, వీరేష్, నరేష్ నాయకులు పాల్గొనడం జరిగింది

పెద్దపాడులో రూ.40 లక్షల బీటీ రోడ్డు పనులకు భూమిపూజ

అభివృద్ధి పనులకు ప్రాధాన్యత.ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి




కల్లూరు ప్రతినిధి, సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)



కర్నూలు జిల్లా,కల్లూరు అర్బన్ 36వ వార్డు పరిధిలోని పెద్దపాడు గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు రూ.40 లక్షల విలువైన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి భూమిపూజ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలు, విద్యార్థులు, వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ డీఈ మనోహర్‌రెడ్డి, రెడ్డి తిరుమలేశ్వరరెడ్డి, రెడ్డి లోకేశ్వరరెడ్డి, పరమేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, పెద్ద బీచుపల్లి, చిన్న బీచుపల్లి, ఏ.నాగలాపురం గ్రామాల టీడీపీ నాయకులు సుబ్బారెడ్డి, వేదాంతం రెడ్డి, నరసింహ, నబీ సాబ్, నడిపన్న తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట అన్నస్వామిపల్లె లో రూ.1.40 లక్షలు పలికిన వినాయక స్వామి లడ్డు వేలం పాట..





రేణిగుంట సెప్టెంబర్ :16(రిపబ్లిక్ న్యూస్)అన్నా స్వామిపల్లి గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకల్లో భాగంగా వినాయక స్వామి లడ్డూ వేలం పాటను ఘనంగా నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేలం పాటలో లడ్డూకు మంచి డిమాండ్ ఏర్పడింది. గత ఏడాది వినాయక స్వామి లడ్డూ రూ.1,10,000లకు వేలం జరగగా, ఈ ఏడాది రూ.1,40,000లకు కరణం గోపాలరెడ్డి దక్కించుకున్నారు.ప్రతి ఏడాది వినాయక స్వామి లడ్డూ వేలం పాటలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోందని కరణం గోపాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఏడాది కూడా వేలం పాటలో పాల్గొని స్వామివారి లడ్డూను దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వినాయక స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ఆవుల మురగయ్య వినాయక స్వామికి భక్తిశ్రద్ధలతో రూ.100 నోట్లతో కూడిన గజమాలను సమర్పించారు. గత ఏడాది రూ.45 వేల విలువైన వంద రూపాయల నోట్లతో గజమాలను తయారు చేసి స్వామివారికి అలంకరించగా, ఈ ఏడాది రూ.81 వేల విలువైన రూ.100 నోట్లతో ప్రత్యేకంగా గజమాలను తయారు చేసి వినాయక స్వామికి ధరింపజేశారు. గజమాల సమర్పణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.వినాయక చవితి సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలను నిర్వహించారు లడ్డూ వేలం, గజమాల సమర్పణ కార్యక్రమాల్లో గ్రామస్తులు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో అన్నా స్వామిపల్లి గ్రామ యూత్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 40 లక్షలతో మండపం నిర్మించేందుకు ముందుకు వచ్చిన నంది విగ్రహ దాత



మహానంది, సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్)
మహానంది క్షేత్రంలోని పెద్ద రాతి నంది విగ్రహం చుట్టూ సుమారు రూ. 40 లక్షలకు పైగా సొంత నిధులతో మండపం నిర్మించేందుకు గుంటూరుకు చెందిన దాతలు రవీంద్ర, లక్ష్మి అపర్ణ దంపతులు ముందుకొచ్చారని ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మహానంది దేవస్థానంలో ప్రతి నెల, రెండు నెలలకు ఒకసారి వచ్చే ప్రదోషకాల సమయంలో శ్రీ నందీశ్వర స్వామికి నందీశ్వర అభిషేకం చేస్తున్న విషయం తెలిసిందే అన్నారు. గర్భాలయం ఎదురుగా ఉన్న నందీశ్వర స్వామి వారికి అభిషేకం చేస్తున్న సమయంలో వినియోగించే ద్రవ్యాలు బయటికి వెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉందన్నారు. అందులో భాగంగా గతంలో ప్రస్తుతం నంది సర్కిల్ లో ఉన్న రాతి నంది విగ్రహాన్ని అందించిన దాత రవీంద్రను కలిసి నంది చుట్టూ మండపం నిర్మిస్తే భక్తులు అభిషేక పూజల్లో పాల్గొన్నందుకు అవకాశం ఉండడంతో పాటు మహానంది ఆలయం ఎంతో ప్రాచుర్యం పొందుతుందని విజ్ఞప్తి చేశామన్నారు. స్పందించిన దాత రవీంద్ర దంపతులు మండపం నిర్మించేందుకు ముందుకు వచ్చారన్నారు. ఈ మేరకు వారికి స్వామి, అమ్మవారి చిత్రపటం బహుకరించి ప్రసాదాలు అందజేశారు.

సీసీ కెమెరా కంటికి చిక్కిన బంగారు దొంగ!

రద్దీ ప్రాంతాల్లో మహిళల బ్యాగులే టార్గెట్.. నాలుగు కేసుల్లో 30 తులాల బంగారం స్వాధీనం







కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16)
రద్దీగా ఉండే ప్రాంతాల్లో మహిళల హ్యాండ్‌బ్యాగులను లక్ష్యంగా చేసుకుని బంగారు ఆభరణాలు చోరీ చేస్తున్న నిందితురాలిని కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితురాలిని గుర్తించిన పోలీసులు ఆమె వద్ద నుంచి 30 తులాల బంగారు ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.
కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు.
మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని ఓ మహిళ హ్యాండ్‌బ్యాగ్ నుంచి సుమారు 24 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. తిరుపతికి చెందిన బాధితురాలు అనంతపురంలో వివాహ కార్యక్రమానికి హాజరైన అనంతరం మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి దర్శనం కోసం వచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.
ఆరాధనోత్సవాల సందర్భంగా మంత్రాలయానికి భారీగా భక్తులు తరలిరావడంతో పోలీసులు కేసును సవాల్‌గా తీసుకున్నారు. చోరీ ఎక్కడ, ఎప్పుడు జరిగిందనే దానిపై స్పష్టమైన ఆధారాలు లేకపోవడంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.
బాధితురాలు ప్రయాణించిన మార్గం, ఆమె కదలికలను పరిశీలించడంతో పాటు మంత్రాలయం మఠం పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. క్రైమ్ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి ఏర్పాటు చేసిన అదనపు సీసీటీవీ కెమెరాల ఫుటేజీలు దర్యాప్తులో కీలకంగా మారాయి. వాటి ఆధారంగా అనుమానితురాలిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా చోరీకి పాల్పడినట్లు వెల్లడైందని ఎస్పీ తెలిపారు.
విచారణలో బస్టాండ్లు, బస్సులు తదితర రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులకు తెలియకుండా హ్యాండ్‌బ్యాగుల నుంచి పర్సులు, బంగారు ఆభరణాలు చోరీ చేసిన మరో మూడు ఘటనల్లోనూ ఆమె ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.
దీంతో కర్నూలు త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, మంత్రాలయం, పాణ్యం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన నాలుగు చోరీ కేసులు ఛేదించినట్లు ఎస్పీ వెల్లడించారు. నాలుగు కేసుల్లో చోరీకి గురైన బంగారు ఆభరణాల్లో మొత్తం 30 తులాలను పోలీసులు రికవరీ చేశారు. నిందితురాలిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సీసీటీవీల ఏర్పాటుకు సూచన
చోరీ కేసుల ఛేదనలో సీసీటీవీ కెమెరాలు కీలక ఆధారాలుగా నిలిచాయని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు, వ్యాపారులు, ఉత్సవాల నిర్వాహకులు తమ ప్రాంగణాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రద్దీ ప్రదేశాల్లో ప్రజలు తమ బ్యాగులు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

పోలీసు బృందాలకు రివార్డులు
చోరీకి గురైన బంగారు ఆభరణాలను ఒక్క గ్రాము కూడా తగ్గకుండా పూర్తిగా రికవరీ చేసిన పోలీసు బృందాలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. కేసుల ఛేదనలో త్రీ టౌన్ ఎస్ఐ బాల నరసింహులు, హెచ్‌సీలు బి. శ్రీనివాసులు, నాగరాజు, పీసీలు శేఖర్, కృష్ణ, పరమేశ్వరుడు, వీరబాబు తదితరులు కీలకంగా పనిచేశారు. మీడియా సమావేశంలో డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, త్రీ టౌన్ సీఐ శేషయ్య, ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ్ సింహ పాల్గొన్నారు.

పిల్లలు ఆరోగ్యానికి బలవర్ధకమైన ఆహారం ఎంతో అవసరం

ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈరమ్మ, ఏఎన్ఎం గాయత్రి





చిప్పగిరి, సెప్టెంబర్, 16,(రిపబ్లిక్ న్యూస్) పిల్లలు ఆరోగ్యకరంగా, దృఢంగా ఉండాలంటే తప్పనిసరిగా బలవర్ధకమైన పోషకాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈరమ్మ, ఏఎన్ఎం గాయత్రి అంగన్వాడి ఉపాధ్యాయురాలు బాల రంగమ్మ మహిళలకు సూచించారు. బుధవారం నేమకల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 3 అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ ఈరమ్మ ఆధ్వర్యంలో పోషణ వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లల్లో పోషకాహార లోపం దీర్ఘకాలిక వ్యాధులు నివారణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పుట్టినప్పటినుంచి ఆరు నెలల వరకు శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. పిల్లల శారీరక ఎదుగుదల, గుండె పనితీరు, శరీర ఉష్ణోగ్రత తదితర అవసరాలకు తగిన విధంగా బలమైన ఆహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార బాలికల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం పోషణ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 9 నుంచి జాతీయ పోషకాహార వారోత్సవాలను ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తుందన్నారు. వారోత్సవాలలో పలు ఆకుకూరలు, ఆహార దినుసులు, చిరుధాన్యాలు, గుడ్లు, పాలు ప్రదర్శించారు. అంగన్వాడి టీచర్లు వన్నూరుబి, పార్వతమ్మ, సుజాత న్యూట్రిషన్ అధికారి తులసీరామ్, ఆశాలు రాధా, వీరమ్మ ఆయా ఆదిలక్ష్మి, చిన్నారులు, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

కేతవరంరైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా

పంట నష్టాలపై టీడీపీ ప్రభుత్వం వెంటనే స్పందించాలి -పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి డిమాండ్



ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్)
పాణ్యం నియోజకవర్గ ఓర్వకల్లు మండలం వైయస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి చేతికందే సమయంలో చెరుకు పంట దగ్ధం.. నీరందక మరోవైపు ఎండిపోతున్న పంటలు.. రైతుల కన్నీళ్లపై ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోంది.
ఓర్వకల్లు మండలం కేతవరం గ్రామంలో రైతు గోవర్ధన్‌కు చెందిన 2 ఎకరాల చెరుకు పంటను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కేతవరం గ్రామానికి వెళ్లి దగ్ధమైన చెరుకు పంటను పరిశీలించి, బాధిత రైతును పరామర్శించారు.ఈ ఘటనతో రైతుకు సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతు కాటసాని దృష్టికి తీసుకెళ్లారు. మరో నెల రోజుల్లో నవంబర్‌లో కోత ప్రారంభించాల్సిన పంట చేతికందే సమయంలో దగ్ధం కావడంతో రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

గ్రామంలోని మొక్కజొన్న పంటలను కాటసాని పరిశీలించారు. వర్షాలు లేక, సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న దుస్థితిని స్వయంగా పరిశీలించారు. నీరందక ఎండిపోయిన బోర్ల పరిస్థితిని రైతులతో కలిసి చూశారు.ఉల్లి పంటలకు కూడా సరైన నీరు అందక ఉల్లిపాయలు లావు పెరగకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు కాటసాని వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.
అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతుకు.. ఒకవైపు నీరందక పంటలు ఎండిపోతుంటే, మరోవైపు చేతికందే సమయంలో పంటలు దగ్ధమవుతున్నాయి. అయినా ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరం అని అన్నారు.రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా. రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదు. రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని కాటసాని రామభూపాల్ రెడ్డి మండిపడ్డారు.టీడీపీ ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించాలి. నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి, బాధిత రైతులకు వెంటనే తగిన నష్టపరిహారం అందించాలి అని కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేతవరం గ్రామ రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఓర్వకల్లులో టీడీపీ మండల స్థాయి సమావేశం

పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం

ఓర్వకల్ మండల టిడిపి కన్వీనర్ నాగిరెడ్డి,



ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నెల బుధవారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశానికి ఓర్వకల్లు టీడీపీ మండల అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో పార్టీ క్లస్టర్, కో-క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్, కో-యూనిట్ బాధ్యులు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై చర్చించారు.
అలాగే పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం



కావడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మరియు పార్టీకి మధ్య వారధిగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

జై.. జై.. గణేశ

గంగమ్మ ఒడికి గణ నాథుడు

అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన వేడుకలు

మేళ తాళాలు, మంగళ వాయిద్యాతో భక్త జనం మధ్య గ్రామోత్సవం

హోరెత్తిన గణపతి బప్పా మోరియా,జై బోలో గణేష్ మహరాజ్ కి జై నినాదాలు

మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం, సేవ కార్యక్రమాలు



బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):- నంద్యాల జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని గ్రామాల్లోని వీధి వీధిలో కొలువుతీరిన గణనాథులు మూడు రోజుల పాటు భక్తుల చేత విశేష పూజలు అందుకున్నారు. ఆ తర్వాత చివరి బుధవారం బండి ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీలు గణేష్ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించాయి. గణేష్ మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజల ఆకలి తీర్చారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త జనం ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ చిన్న,పెద్ద అనే తేడా లేకుండా కుటుంబ సమేతంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాల్లో కుల మతాలకు అతీతంగా అందరూ నిమజ్జన వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. అయితే నేల తాళాలు మంగళ వాయిద్యాలతో మీరమిట్లు గొలిపే బాణసంచ వెలుగులు పేలుళ్ల శబ్దాలు, భక్తజనుల కేరింతలు, భక్తుల కోలాట నృత్యాలు, భజన కార్యక్రమాల మధ్య వినాయక నిమజ్జన వేడుకలు రాత్రి వరకు కోలాహలంగా సాగాయి. జై బోలో గణేష్ మహరాజ్ కి జై.. గణపతి బప్పా మోరియా .. భక్తుల నినాదాలతో గ్రామాల్లోని వీధులన్నీ మారు మ్రోగుతున్న క్రమంలో గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. అయితే ప్రస్తుత ఎల్ నీనో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపధ్యంలో నీటి పారుదల శాఖ అధికారులు గణనాథుడి నిమజ్జన వేడుకలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. కేసీ కెనాల్, కుందూ నది , తెలుగు గంగకు నీటిని విడుదల చేసి చెరువులను నింపుతున్నారు. ఈక్రమంలో ఆయా గ్రామాల సరిహద్దుల్లో ఉన్న కుందూ నది, కేసీ కెనాల్, తెలుగు గంగా, చెరువులు నీటి కుంటల్లో గణనాథుడిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై జగన్మోహన్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చేపట్టారు. కాగా నిమజ్జన వేడుకల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి.







అధికార పార్టీ అండదండలు చూసుకొని జర్నలిస్టులపై దుర్భాషలాడిన మాజీ ఎంపీపీ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

అధికార పార్టీ నేత అండదండలతో రాత్రికి రాత్రే అడవి నరికివేత

'వార్త' ప్రచురించిన జర్నలిస్టుకు బెదిరింపులు



మల్లాపూర్ సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)అటవీ ప్రాంతంలో అక్రమంగా టేకు కలపను నరికివేస్తున్నారంటూ రత్నాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నల్ల రాజన్నపై ఓబులాపూర్, ఓబులాపూర్ ఎస్టీ తండా రెండు గ్రామాల ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పత్రికల్లో వార్తలు ప్రచురించినందుకు జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలు మొదలయ్యాయి. ఈ నిజాన్ని వెలుగులోకి తెచ్చిన మల్లాపూర్ మండల రిపోర్టర్ రుద్ర రాంప్రసాద్, తోటి పాత్రికేయుడు మోర సతీష్‌లకు మాజీ ఎంపీపీ నల్ల రాజన్న ఫోన్ చేసి అత్యంత కఠినమైన అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ, "మీ సంగతి చూస్తా" అంటూ బహిరంగంగా బెదిరింపులకు గురిచేశారు. అధికార పార్టీ రాజకీయ బలంతో మీడియా గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్న నల్ల రాజన్నపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, విలేకరులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జర్నలిస్టులందరూ కలిసి మల్లాపూర్ సబ్-ఇన్‌స్పెక్టర్ అనిల్ కు ఆడియో రికార్డింగ్ సాక్ష్యాలతో సహా అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై జిల్లా, రాష్ట్రస్థాయి జర్నలిస్టుల సహకారంతో ఉన్నత స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులను కలిసి ఫిర్యాదు అందజేస్తామని, అధికార పార్టీ నాయకులకు తలోగ్గి, చర్యలకు వెనకాడితే ఇట్టి విషయాన్ని జిల్లా జర్నలిస్తుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని, వాస్తవాలనే వార్తలుగా రాసే జర్నలిస్ట్ లకు రక్షణ లేకుండా పోయిందనిపలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు.

ఎంపీడీఓ రాజేంద్ర ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్.

మండల కేంద్రం ఓబులవారిపల్లి లోని ఎంపీడీవో కార్యాలయం లో బుధవారం అఖిలపక్ష సమావేశంజరిగినది, ఈ సమావేశం ఎంపీడీవో ఎం వి ఎన్ రాజేంద్ర అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగ రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంగంపేటలో ఐదు బూతులు ఉన్నవి వాటికి సంబంధించిన వివరాలు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్తూ రిహాబిటేషన్లో గ్రామాలను మరియు డేంజర్ జోన్ లో గ్రామాలు తరలించడం జరిగింది,ప్రస్తుతం ఉన్న గ్రామాలకు బూతులు కి చాలా దూరం ఉన్నందువలన దయచేసి ఆ గ్రామ పరిధిలో ఉన్నటువంటి గవర్నమెంట్ బిల్డింగ్ లో ప్రజలకి స్వేచ్ఛగా ఓటు వేసుకునే హక్కు కల్పించాలని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, అనంతరం ఎండిఓ రాజేంద్ర స్పందించి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని విధాల అధికారులు సహకరిస్తారని అన్నారు, 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 51 పోలింగ్ బూతులు కనుగొనడం జరిగినదని అన్ని విధాల ఓటర్లకు అనుకూలంగా ఉంటుందని నిర్ణయించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం సిపిఎం జనసేన తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొనడం జరిగినది సమావేశంలో ఎండిఓ ఎన్ వి ఎన్ రాజేంద్ర, డిప్యూటీ ఎండిఓ రామ్మోహన్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు.





మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు బ్యాగులు, షూస్ పంపిణీ



రాయికల్ మండలం సెప్టెంబర్,16 (రిపబ్లిక్ న్యూస్) జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల ప్రకారం విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు మరియు షూస్ పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా నోడల్ ఆఫీసర్ రమేష్ బాబు మరియు కళాశాల ప్రిన్సిపల్ కొంక వేణు విచ్చేసి, విద్యార్థులకు బ్యాగులు మరియు షూస్‌ను అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఇటువంటి సదుపాయాలు కల్పించడం ద్వారా చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని, ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు గుర్రాల సాయికృష్ణ, రాంబాబు, రాజశేఖర్, అరుణ్, అనీష్, రాజు, విశ్వప్రసాద్, నాగేశ్వరి, జ్ఞానేశ్వర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నిమజ్జనానికి పటిష్ట పోలీసు బందోబస్తు

ప్రత్యేక భద్రత ఏర్పాట్లు.



రైల్వే కోడూరు సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వినాయక స్వామి విగ్రహాల నిమజ్జనానికి సుమారు 170 విగ్రహాలు నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని వీటికోసం ఓబులవారిపల్లి మండలం మంగంపేట చెరువు వద్ద నిమజ్జనానికి పటిష్ట పోలీసు బందోబస్తు జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ తన సిబ్బందితో పాటు ఎస్పీఎఫ్ ఎస్ఐ రామకృష్ణ భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు, నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లను నిమజ్జనం జరిగే చెరువు పరిసరాల లోచేసినట్లు వారు తెలియజేశారు, నిమజ్జనానికి వచ్చే వినాయక వాహనాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నట్లు తెలియజేశారు, నిమజ్జన ప్రాంతంలో ప్రజల, భక్తుల శ్రేయస్సు దృష్ట్యా అంబులెన్సులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు అలాగే చెరువు ప్రాంతంలో క్రేన్లు జెసిబి లు లైటింగ్ అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు, నిమజ్జన సమయంలో ముందు జాగ్రత్త చర్యగా గజ ఈతగాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, నిమజ్జనానికి కోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లి, పుల్లంపేట, తదితర ప్రాంతాల నుండి నిమజ్జనానికి సుమారు 170 విగ్రహాలు రానున్నట్లు గుర్తించి పటిష్ట భద్రత ఏర్పాట్లు మైక్ సిస్టం కూడా అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఎస్సై సుజన్ కుమార్ తెలియజేశారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి.. వ్యక్తిపై కత్తితో దాడి

అవుకు జూలై 16 రిపబ్లిక్ న్యూస్

నంద్యాల జిల్లా అవుకు పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. కోట వీధికి చెందిన ఉయ్యాలవాడ సుధాకర్‌పై గుర్తుతెలియని వ్యక్తి కత్తితో దాడి చేసి పరారైనట్లు సమాచారం. ఈ దాడిలో సుధాకర్‌కు పొట్ట భాగంలో కత్తిపోటు గాయం కావడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బనగానపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఘటనతో అవుకు పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వ్యక్తి కోసం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విఘ్నేశ్వరునికి వీడ్కోలు పలికిన బి కమ్మ పల్లె ప్రజలు,


వంద రూపాయల నోట్లతో గజమాల ప్రత్యేక ఆకర్షణ.





రైల్వే కోడూరు సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్.

ఓబులవారిపల్లి మండలం బి కమ్మ పల్లె గ్రామంలో వినాయక చవితి మహోత్సవం ఘనంగా భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా బి కమ్మపల్లి ప్రజలు భక్తులు వినాయక ఉత్సవాన్ని జరుపుకున్నారు, ఆయనకు వంద రూపాయల నోట్లతో గజమాల వేసి భక్తిని చాటుకున్నారు, వంద రూపాయల నోట్ల గజమాల వినాయకుని మెడలో భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, భిన్నమైన దివ్యమైన ప్రత్యేక అలంకరణతో బాసిల్లిన బొజ్జగణపయ్యను చూసేందుకు పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి ఆయనను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు విగ్నేశ్వరుని నిమజ్జోత్సవాన్ని గ్రామంలోని చిన్న పెద్ద యువత ఎంతో ఉత్సాహంతో ఊరేగింపును జరుపుకున్నారు, ఊరేగింపులో డప్పుల శబ్దాలతో బాణాసంచాహోరులో ఉట్టి కొట్టే కార్యక్రమం భక్తులకు కనువిందుగా నిలిచింది, గ్రామంలోని వీధుల గుండా లంబోదరుని ఊరేగింపు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా సాగింది భక్తులు నైవేద్యం వినాయకునికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకొని భక్తిని చాటుకున్నారు, కోలాటం,మంగళ వాయిద్యాలు, మధ్య



గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది, పురవీధులలో ఊరేగింపు ముగిసిన అనంతరం విగ్నేశ్వరుని విగ్రహాన్ని నీటిలో శాస్త్రోక్తంగా జల ప్రవేశం చేశారు, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో చప్పిడి రమేష్ బాబు కోడూరు రామప్రసాద్,గంగవరం గీతానాథ్,వేమన చంద్రశేఖర్ నాయుడు,జనార్దన్ నాయుడు, యేసయ్య, మాడుపూరి నరేష్ నాయుడు, సంకనంశ్రీరాములు వీరితోపాటు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు ప్రజలు మహిళలు, యువత,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బొమ్మ వరంలో .... ఓబులవారిపల్లె మండలం బొమ్మ వరం గ్రామంలో బిజెపి నాయకుడు గడ్డం చంగల్ రాజు ఆధ్వర్యంలో లంబోదరుని నిమజ్జనోత్సవ కార్యక్రమంలో అత్యంత వైభవంగా జరిగినది పురవీధులలో ఊరేగింపు ఘనంగా సాగింది భక్తులు నైవేద్యాన్ని స్వామికి సమర్పించితమ మొక్కులను తీర్చుకున్నారు గ్రామంలో భక్తులు రంగులు చల్లుకుని వసంతోత్సవాన్ని సంతోషంగా జరుపుకున్నారు, గ్రామంలోని యువత,పెద్దలు, మహిళలు, పిల్లలు,అందరూ గణేష్ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు,అనంతరం విఘ్నేశ్వరుని ఊరేగింపుగా పురవీధుల గుండా నీటిలో నిమజ్జనం చేశారు, లంబోదరుని లడ్డును వేలంలో టిడిపి నాయకుడు గడ్డం చెంగల్ రాజు 90 వేల రూపాయలకు దక్కించుకున్నారు,ఈ కార్యక్రమంలో టి డి పీ గడ్డం చెంగల్ రాజు, బిజెపి గడ్డం చెంగల్ రాజు, శకునాల నరసింహారాజు, లవిడి చిన్న సుబ్బరాజు,గంగాధర్ రాజు, చక్రవర్తుల సుబ్రమణ్యం రాజు, చక్రవర్తుల సుబ్బరాజు, లవిడి మణమ్మ, తదితరులు గణేశుని నిమజ్జనోత్సవం లో పాల్గొని విజయవంతముగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ప్రపంచ దేశాలు చొరవ తీసుకోవాలి









సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్

ప్రపంచవ్యాప్తంగా నేడు జరుగుతున్న యుద్ధాలపై ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ యుద్ధాలవల్ల ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభం లోకి నెట్టింది. నేడు పలు దేశాల మధ్య యుద్ధాల వల్ల అన్ని దేశాలలో నిత్యావసర ధరలు ఎగిసిపడుతున్నాయి. వాస్తవానికి యుద్ధాలు మానవాళికి అపారమైన నష్టాన్ని మిగిల్చాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో కోట్లాది మంది సైనికులు, ప్రజలు మరణించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణుశక్తి, సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మరింత భయంకరమైన విధ్వంసం జరిగింది. దాదాపు ఎనిమిది కోట్ల మంది ప్రాణ నష్టం, లక్షల కోట్ల ధన నష్టం జరిగింది. దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలాయి. అయినా, ప్రపంచానికి శాశ్వత శాంతి లభించలేదు. లీగ్ ఆఫ్ నేషన్స్, ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి వంటి సంస్థలు ఏర్పడినా ప్రపంచంలో యుద్ధాలు ఆగలేదు. సామ్రాజ్యవాదం, ఆర్థిక ఆధిపత్యం, మతపరమైన విద్వేషాలు, పరోక్ష యుద్ధాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం కొరియా, వియత్నాం యుద్ధాలు కూడా లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్నాయి. పాలస్తీనా--ఇజ్రాయెల్ ఘర్షణలు, ఉక్రెయిన్ యుద్ధం వంటి సంఘటనలు ప్రపంచాన్ని అశాంతి వైపు నెడుతున్నాయి. గతం నుంచి పాఠాలు నేర్చుకోవడంలో మానవజాతి విఫలమవుతోంది. కళింగ యుద్ధానంతరం పశ్చాత్తాపం చెందిన అశోకుడు.. ప్రజల సంక్షేమం, శాంతి, అభివృద్ధి కోసం కృషి చేశాడు. ప్రస్తుతం ప్రపంచంలో అలాంటి పరివర్తన ఎంతవరకు కనిపిస్తోంది?! వసుధైవ కుటుంబకంలో ప్రపంచమంతా ఒక కుటుంబమే. అయినప్పటికీ, ఆధిపత్య ధోరణులు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులు, మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే వర్గాలు యుద్ధానంతర సమాజ దుస్థితిని మరిచిపోతున్నాయి. అణ్వాయుధాలు, ఖండాంతర క్షిపణులు, అపారమైన ఆయుధ సంపత్తి శాంతిని తీసుకురాలేవు. అదే సంపదను పేదరికం, ఆకలి, వైద్యం, విద్య కోసం వినియోగిస్తే ప్రపంచం మరింత సంతోషంగా మారుతుంది. యెమెన్, సూడాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల్లో ప్రజలు నేటికీ ఆకలి, నిరాశ్రయం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. మానవాళిపై దయ, ప్రేమ, సహానుభూతి పెరిగినప్పుడే సుస్థిర శాంతి సాధ్యమవుతుంది. శాంతి చర్చలు కేవలం రాజకీయ ప్రయోజనాలకే పరిమితం కాకుండా మానవ సంక్షేమానికి దారి తీయాలి. ప్రపంచ శాంతి స్థాపనలో భారతదేశం తన సాంస్కృతిక వారసత్వం, అహింసా సిద్ధాంతం, "వసుధైవ కుటుంబకం" భావనల ద్వారా మార్గదర్శకత్వం వహించాలి. మరోవైపు పశ్చిమాసియాలో ఇరాన్?తో చేస్తున్న యుద్ధం అమెరికాకు తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. 2026 ఆగస్టు నాటికి అమెరికా రక్షణ శాఖ ఈ యుద్ధం కోసం సుమారు 38 బిలియన్? డాలర్లు (సుమారు రూ.3.65 లక్షల కోట్లు) మేర ఖర్చు చేసినట్లు కాంగ్రెషనల్? బడ్జెట్ ఆఫీస్? (సీబీఓ) తాజా నివేదికలో పేర్కొంది. ఒక వేళ యుద్ధం తీవ్రత జులై నాటి స్థాయికి పెరిగితే, అమెరికా నెలవారీ యుద్ధ ఖర్చు 3 బిలియన్? డాలర్లకు చేరే అవకాశం ఉందని హెచ్చరించింది.సీబీఓ అనేది అమెరికా కాంగ్రెస్?కు, బడ్జెట్?, ఆర్థిక విశ్లేషణలు అందించే ఒక నిష్పాక్షిక సంస్థ. ఇది తాజాగా "ఇరాన్?పై అమెరికా సైనిక చర్యల ఖర్చు అంచనా" అనే పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. అందులో ఇరాన్?తో యుద్ధానికి సంబంధించిన ఖర్చులను నాలుగు విభాగాలుగా చూపించింది. అవి ఏమిటంటే? రక్షణ శాఖ కార్యకలాపాలు, రవాణా, నిర్వహణ ఖర్చులు; ఆర్డ్నెట్? ఖర్చులు (ఒకదాని కోసం కేటాయించినవి మరొకదానికి వాడడం వల్ల కలిగే నష్టం); సరఫరా అంతరాయాలు, ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక నష్టాలు; దౌత్యపరమైన చర్యలు, విదేశీ సాయం వంటి అదనపు ఖర్చులు. "అమెరికా రక్షణ శాఖ ఖర్చు చేసిన 38 బిలియన్ డాలర్లలో ఎక్కువ భాగం, యుద్ధంలో వాడేసిన మందుగుండు సామగ్రిని, నష్టపోయిన ఆయుధాలను మళ్లీ భర్తీ చేసుకోవడానికి ఖర్చు అయ్యింది. యుద్ధ విమానాల మోహరింపు, ఇంధనం ఖర్చు కూడా ఇందులో భాగంగా ఉంది. వాస్తవానికి యుద్ధం ప్రారంభమైన మొదట్లో ఘర్షణలు చాలా తీవ్రంగా జరిగాయి. ప్రస్తుతం తక్కువ తీవ్రతతో నామమాత్రంగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఒకవేళ మే, జూన్? నెలల తరహాలోనే మళ్లీ ఘర్షణలు తీవ్రమైతే, అమెరికా అదనంగా నెలకు 2 బిలియన్? డాలర్లు (సుమారు రూ.19.182 కోట్లు) ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అదే ఈ ఘర్షణలు జులై నాటి తీవ్రతకు పెరిగితే ఆ ఖర్చు నెలకు 3 బిలియన్ డాలర్లు (సుమారు రూ.28,773 కోట్లు)కు చేరుతుంది. యుద్ధం తీవ్రత మరింత పెరిగితే ఆ ఖర్చులు ఇంకా పెరగవచ్చు. రక్షణ శాఖ మాకు అవసరమైన సమాచారాన్ని అందించకపోవడం వల్ల, ప్రభుత్వ డేటాబేస్లు, బహిరంగ నివేదికల ఆధారంగా ఈ అంచనాలు వేశాం" అని సీబీఓ పేర్కొంది. జూన్?లో ట్రంప్ ప్రభుత్వం 87.6 బిలియన్ డాలర్ల అదనపు నిధులు కోరింది.అందులో రక్షణ శాఖకు సంబంధించినవే 67.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇందులో ఇరాన్?తో యుద్ధానికి కేటాయించినవి 42.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇది సీబీఓ అంచా వేసిన ఖర్చు కంటే 10 శాతం ఎక్కువ కావడం గమనార్హం.క్షిపణి రక్షణ వ్యవస్థల వాడకం భారీగా పెరగడం వల్ల అమెరికా వద్ద మిస్సైల్స్? నిల్వలు భారీగా తగ్గిపోయే ప్రమాదం ఉందని సీబీఓ ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా సైన్యానికి ఇది ఇబ్బందికర పరిణామమేనని స్పష్టం చేసింది. ఇరాన్? వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల హర్మూజ్? జలసంధి, ఎర్ర సముద్రం ద్వారా జరిగే చమురు, సహజవాయువు రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు, పెట్రోల్?, డీజిల్, జెట్ ఫ్యూయెల్? ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఇంధన ధరల పెరుగుదల వల్ల 2027 మొదటి త్రైమాసికంలో వినియోగ వస్తువుల ధరలు (పీసీఈ) ద్రవ్యోల్బణం మునుపటి అంచనాల కంటే 0.5 శాతం, కోర్ పీసీఈ ద్రవ్యోల్బణం 0.3 శాతం మేర పెరగవచ్చని భావిస్తున్నారు. ఈ ప్రభావం అమెరికా ట్రెజరీ వడ్డీ రేట్లపై కూడా పడే అవకాశం ఉందని, 2026లో మూడు నెలల ట్రెజరీ బిల్లు రేట్లు 0.2 శాతం వరకు పెరగవచ్చని సీబీఓ అంచనా వేసింది. అయితే దౌత్యపరమైన చర్యలు, విదేశీ సహాయానికి అయ్యే అదనపు ఖర్చులను ఇప్పుడే కచ్చితంగా అంచనా వేయలేమని, అది యుద్ధ ముగింపుపై ఆధారపడి ఉంటుందని సీబీఓ పేర్కొంది. ఏదేమైనా ఈ యుద్ధాలు త్వరగా ముగిసిపోతే తప్ప ప్రజలకు కాస్త ఉపశమనం లభించదు. ఆ దిశగా ప్రపంచ దేశాలు చొరవ తీసుకొని యుద్ధాలు జరిగే దేశాల మధ్య సంధి కుదిర్చి మరింత ఆర్థిక సంకోభంలోకి వెళ్ళకుండా చూడాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



తిరుమలలో భక్తుల కోసం 32 ఎలక్ట్రిక్ బస్సులు

సెప్టెంబర్ 16రిపబ్లిక్ న్యూస్

తిరుమలలో భక్తుల రాకపోకలకు వీలుగా రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. రిలయన్స్ ఈ-మొబిలిటీ సీఈఓ నితిన్ సేత్, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్రా ఎల్లా, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా టీటీడీ సభ్యులతో కలిసి నారాయణ గిరి సర్కిల్ నుంచి ఎస్వీ మ్యూజియం వరకూ ఎలక్ట్రిక్ బస్సులో సీఎం ప్రయాణించారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికీ బీమా సదుపాయం కల్పించాలని టీటీడీ నిర్ణయించిందని సీఎం తెలిపారు. ఎల్ఐసీతో కలిసి ఆధార్ ఆధారిత ఆన్‌లైన్ బీమా అమలు చేయనున్నట్లు చెప్పారు. దురదృష్టవశాత్తూ తిరుమలలో భక్తుడు మరణిస్తే రూ.2 లక్షల ఆర్థిక సాయం అందేలా ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 5 వేల దేవాలయాలను శ్రీవాణి ట్రస్టు ద్వారా నిర్మాణం చేపడతామన్నారు. మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించాలని కోరుతున్నారని, దీనిపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. శ్రీవారి సేవకులను విద్య, వైద్య రంగాల్లోనూ వినియోగించుకునేలా కార్యాచరణ చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆరు అంశాల్లో తిరుమల తిరుపతి దేవస్థాన కార్యకలాపాలను పునర్వవస్థీకరిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ప్రతి దశలోనూ.. రోగి భద్రత

ఎన్‌సీడీ ద్వారా వ్యాధుల గుర్తింపు..
'సంజీవని'తో నిరంతర వైద్యం
మందుల భద్రత, సురక్షిత వైద్య విధానాలకు ప్రాధాన్యం
సెప్టెంబరు 17న ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం -మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి,సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్ రోగికి వైద్యం అందించడం ఎంత ముఖ్యమో.. ఆ వైద్యం వల్ల ఎలాంటి హాని కలగకుండా చూడటం కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వ్యాధిని ముందుగానే గుర్తించడం, సకాలంలో చికిత్స అందించడం, మందులను సురక్షితంగా వినియోగించడం, చికిత్స అనంతరం రోగి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం ద్వారా రోగి భద్రతను బలోపేతం చేయాలన్నారు. ఎన్‌సీడీ 4.0లో ఇప్పటికే 2.83 కోట్ల మందికి పైగా పరీక్షలు నిర్వహించగా.. 59.38 లక్షల మందిలో అధిక రక్తపోటు, 48.32 లక్షల మందిలో మధుమేహం గుర్తించినట్లు తెలిపారు. వ్యాధి గుర్తించిన వారికి సకాలంలో వైద్యం అందేలా 'సంజీవని' ద్వారా సేవలను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. సెప్టెంబర్ 17 ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం సందర్భంగా మంత్రి బుధవారం ప్రకటన విడుదల చేశారు.



రక్తపోటు, మధుమేహంతో పాటు నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందన్నారు. రాష్ట్రంలో 18 ఏళ్లు పైబడిన వారికి ఎన్‌సీడీ 4.0 ద్వారా విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. క్యాన్సర్ పరీక్షల్లో అనుమానం ఉన్న వారిని తదుపరి పరీక్షలు, అవసరమైన చికిత్స కోసం పంపిస్తున్నామని చెప్పారు. వ్యాధి గుర్తించిన తర్వాత వైద్యం అందడంలో జాప్యం లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. అవసరమైన మందులు సరైన మోతాదులో, సరైన సమయంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పరీక్షల్లో వ్యాధి ఉన్నట్లు తేలిన తర్వాత రోగికి తదుపరి వైద్యం అందడంలో ఎలాంటి అంతరాయం ఉండకూడదన్నారు. 'సంజీవని' ద్వారా పరీక్షలు, చికిత్స, మందులు, తదుపరి పర్యవేక్షణ వంటి సేవలను అనుసంధానం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా వైద్యం పొందేలా సేవలను కొనసాగించాలని సూచించారు. ప్రతి రోగి ఆరోగ్య వివరాలను డిజిటలీకరణ చేస్తున్నామని తెలిపారు. సంజీవని ద్వారా రోగులకు ఆరోగ్య భద్రత మరినీత పెరుగుతుందని చెప్పారు.రోగికి అవసరమైన మందులు సరైన మోతాదులో, సరైన సమయంలో అందడం చికిత్సలో కీలకమన్నారు. వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకునేలా రోగులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. రోగులు తాము గతంలో తీసుకున్న చికిత్స, ప్రస్తుతం వాడుతున్న మందుల వివరాలను వైద్యులకు స్పష్టంగా తెలియజేయాలని, సొంతంగా మందుల మోతాదును మార్చడం లేదా నిలిపివేయడం చేయకూడదని తెలిపారు.

మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్'

రేపు 'వారణాసి వాద్‌నగర్ సేవా యాత్ర'లో పాల్గొనున్న సీఎం చంద్రబాబు



అమరావతిసెప్టెంబర్ 16రిపబ్లిక్ న్యూస్ ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనున్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ప్రజా జీవితంలో నరేంద్ర మోదీ చేసిన సేవలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కాశీ నగరంలో వారణాసి?వాద్‌నగర్ సేవా యాత్రను చేపట్టారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంతో ప్రత్యేక అనుబంధం ఉన్న వారణాసి, వాద్‌నగర్‌ను అనుసంధానిస్తూ ఈ సేవా సంకల్ప్ అభియాన్ లో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. యువత, ప్రజా ప్రతినిధులు, సేవా ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ సంకల్ప్ అభియాన్ చేపట్టారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత కీలకమనే సందేశాన్ని 'సేవా సంకల్ప్ అభియాన్' ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ప్రతీ గ్రామం, ప్రతి కుటుంబం, ప్రతి యువత, ప్రతి మహిళ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వామి కావాలనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. సీఎం చంద్రబాబు వారణాసి పర్యటనముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ఉదయం 7.30 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి 9.35 గంటలకు వారణాసి చేరుకుంటారు. ముందుగా 11.15 గంటలకు వారణాసిలోని శ్రీ కాశీ విశ్వనాథుడ్ని ముఖ్యమంత్రి దర్శించుకోనున్నారు. అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ చేరుకుని సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత మధ్యాహ్నం 3.10 గంటలకు వారణాసి నుంచి బయలుదేరి 5.15 గంటలకు తిరిగి అమరావతి చేరుకోనున్నారు.

ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా తిరుమల

భక్తుల అనుభూతిని పెంచేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్
రూ.104 కోట్లతో ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం ప్రారంభం
భక్తుల సౌకర్యార్థం 32 ఈవీ బస్సులు అందించిన రిలయన్స్, భారత్ బయోటెక్
తిరుమల వచ్చే భక్తులకు ఎల్ఐసీ ఆధ్వర్యంలో రూ.2 లక్షల బీమా
రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణం లక్ష్యం
- సీఎం చంద్రబాబు



తిరుమల,సెప్టెంబర్ 16 రిపబ్లిక్ న్యూస్

తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమలలో భక్తులకు మెరుగైన అనుభూతిని అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మికత, సేవాభావం, ఆధునిక సాంకేతికతను సమన్వయం చేస్తామని చెప్పారు. తిరుమల కొండల్లో 89.5 శాతం గ్రీన్ కవర్ ఉందని, దీన్ని మరింత పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం, రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో శ్రీవారికి నిర్వహించే నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రవ, తిరుమలలోని వివిధ ప్రాంతాలను త్రీడీ సాంకేతికత ద్వారా భక్తులు వీక్షించే అవకాశం కల్పించారు. 6 డీవీఆర్ వర్చువల్ రియాలిటీ ద్వారా తిరుమల దర్శన అనుభూతిని ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. గతంలో ఉన్న ఎస్వీ మ్యూజియాన్ని ఆధునీకరించి పునఃప్రారంభించారు. శ్రీవారి వైభవం, తిరుమల చరిత్ర, పురాణ గాథలు, శ్రీవారి పరిణయం తదితర అంశాలను భక్తులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శించేలా టీటీడీ ఈ మ్యూజియాన్ని సిద్ధం చేసింది. టీసీఎస్ ట్రస్ట్ రూ.104 కోట్లతో మ్యూజియాన్ని అభివృద్ధి చేసింది. శ్రీకృష్ణదేవరాయలు సహా వివిధ రాజులు శ్రీవారికి సమర్పించిన ఆభరణాల నమూనాలు, వివిధ కాలాలకు చెందిన చారిత్రక వస్తువులు, స్వామివారికి అలంకరించే కిరీటాలు, ఆభరణాల త్రీడీ నమూనాలను మ్యూజియంలో ఏర్పాటు చేశారు. పానోరమిక్ స్క్రీన్‌పై ఏఐ వీడియో ద్వారా శ్రీవారి పరిణయ విశేషాలను ముఖ్యమంత్రి తిలకించారు. శ్రీవారి సేవకోసం, స్వామి వారిని కీర్తించేందుకు ఆనాటి సంగీత కారులు వినియోగించిన వాయిద్య పరికరాలను కూడా మ్యూజియంలో సీఎం ఆసక్తిగా పరిశీలించారు.

వేగం పెంచిన రజనీకాంత్..

‘ధర్మన్’ షూటింగ్‌పై అప్‌డేట్ ఇచ్చిన దర్శకుడు

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ చిత్రం ‘ధర్మన్’ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మూడో షెడ్యూల్ బుధవారం ప్రారంభమైంది. ఈ విషయాన్ని దర్శకుడు అశ్వత్ తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు.

షూటింగ్ సెట్స్ నుంచి ఒక ఆసక్తికరమైన బిహైండ్-ది-సీన్స్ (బీటీఎస్) వీడియో క్లిప్‌ను ఆయన పంచుకున్నారు. ఈ వీడియోలో సూపర్ స్టార్ రజనీకాంత్, నటి రాశి ఖన్నాతో ముచ్చటిస్తూ కనిపించారు. “ధర్మన్ మూడో షెడ్యూల్ కోసం మళ్లీ తలైవర్‌తో కలిశాను“ అంటూ ఈ పోస్ట్‌కు క్యాప్షన్ జోడించారు. ఈ క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఇటీవలే సెప్టెంబర్ 4న ఈ చిత్ర రెండో షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో చిత్ర నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్.. రజనీకాంత్ ఒక సీనియర్ మెడికల్ ఫ్యాకల్టీగా జూనియర్ డాక్టర్లకు పాఠాలు చెబుతున్న సన్నివేశాలతో కూడిన వీడియోను విడుదల చేసింది. ఈ లుక్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది.

ఈ చిత్రాన్ని లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తున్నారు. కమల్ నిర్మాణంలో రజనీ నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘ధర్మమే వెల్లుమ్’ (ధర్మమే గెలుస్తుంది) అనే ట్యాగ్‌లైన్‌తో కమల్ హాసన్ స్వయంగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు.

ఈ చిత్రంలో రజనీకాంత్ ఒక వైద్యుడి పాత్రలో నటిస్తూనే, సమాజంలోని నేరస్థులను శిక్షించే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. గతంలో విడుదలైన టైటిల్ పోస్టర్‌లో ఆపరేషన్ థియేటర్‌లో స్కాల్‌పెల్ చేతిలో పట్టుకుని, ఒక రౌడీ మృతదేహంపై కాలు వేసి ఉన్న రజనీకాంత్ లుక్ సినిమాపై ఉత్కంఠను మరింత పెంచింది.

ఈ చిత్రానికి యువ సంచలనం అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీతలైన అన్బరివ్ ద్వయం స్టంట్స్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. వరుస షెడ్యూళ్లతో సినిమాను వేగంగా పూర్తి చేసేందుకు చిత్ర యూనిట్ ప్రణాళికలు రచిస్తోంది.



సంపూ.. ఈ బిర్యానీ క్లిక్కయితే..

సంపూర్ణేష్ బాబు



సంపూర్ణేష్ బాబు పేరు వినగానే ఇప్పటికీ హృదయ కాలేయం, సింగం 123, కొబ్బరి మట్ట లాంటి సినిమాలే ముందుగా గుర్తొస్తాయి. స్పూఫ్ కామెడీతో అతనికి ఒక డిఫరెంట్ ఇమేజ్ వచ్చింది. మొదట్లో అదే కొత్తగా అనిపించి సినిమాలకు మంచి క్రేజ్ కూడా తెచ్చింది. కానీ తర్వాత అదే తరహా సినిమాలు కొనసాగడంతో సంపూను మరో రకమైన పాత్రలో ఊహించే అవకాశం దర్శకులకు కూడా పెద్దగా రాలేదు. హీరోగానే చేయాలనే పట్టుదలతో మాత్రం సంపూ ఉండలేదు. కరెంట్ తీగలో చిన్న పాత్ర చేశారు. అల్లరి నరేష్ బందిపోటులోనూ కనిపించారు. జ్యోతిలక్ష్మి, రాజా ది గ్రేట్, దేవదాస్ లాంటి సినిమాల్లో కూడా చిన్న పాత్రలు, స్పెషల్ పాత్రలు చేశారు. అయితే వాటిలో ఏదీ కెరీర్‌ను మరో లెవెల్ కు తీసుకెళ్లేంత పెద్ద క్యారెక్టర్ కాలేదు. మెయిన్ స్ట్రీమ్ సినిమాల్లో సంపూకి రెగ్యులర్‌గా పాత్రలు రావడం కూడా జరగలేదుమార్టిన్ లూథర్ కింగ్ మాత్రం కొంచెం వేరే ప్రయత్నం. అందులో కామెడీ ఇమేజ్‌ను తగ్గించి రెగ్యులర్ పాత్రలో కనిపించారు. కొన్ని రివ్యూల్లో కూడా సంపూ నటన గురించి మంచి కామెంట్స్ వచ్చాయి. అప్పటివరకు కనిపించిన ఓవర్ ది టాప్ స్టైల్‌కు భిన్నంగా సహజంగా చేశారని పేర్కొన్నారు. కానీ ఆ సినిమా తర్వాత కూడా అలాంటి పాత్రలు ఎక్కువగా వచ్చినట్లు కనిపించలేదు. ఇప్పుడు ది ప్యారడైజ్‌లో బిర్యానీ పాత్ర ఆ గ్యాప్‌ను మార్చే అవకాశం తీసుకొచ్చింది. ఇందులో సంపూ నానికి ఫ్రెండ్‌గా సినిమా మొత్తం కనిపిస్తారని చెప్పారు. ఇది చాలా సీరియస్ క్యారెక్టర్ అని, ఇలాంటి పాత్ర తన కెరీర్‌లో ఇప్పటివరకు చేయలేదని కూడా వెల్లడించారు. ఈ పాత్ర కోసం బరువు తగ్గడంతో పాటు జుట్టు, గడ్డం కూడా పెంచారు. సినిమా పూర్తయ్యే వరకు మరో ప్రాజెక్ట్ ఒప్పుకోలేదని చెప్పారు. లేక కథలో బలమైన సపోర్టింగ్ క్యారెక్టర్ ఇచ్చినా నిలబడగలరా? అనే సందేహం చాలా కాలంగా ఉంది. బిర్యానీ పాత్రలో కామెడీ కంటే సీరియస్ షేడ్ ఎక్కువగా ఉంటే, దర్శకులు ఆయనను చూసే విధానం కూడా మారే అవకాశం ఉంటుంది. హీరో పాత్రల కంటే ఇలాంటి క్యారెక్టర్లు కెరీర్ కు ప్లస్ అయ్యే చాన్స్ ఉంది. ది ప్యారడైజ్ సెప్టెంబర్ 24న థియేటర్లలోకి వస్తోంది. శ్రీకాంత్ ఓదెల ఈ పాత్ర కోసం స్పెషల్ గా సంపూను ఎంచుకున్నారు. సాయి రాజేష్ సలహా మేరకు ఆ అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. చాలా కాలం తరువాత పెద్ద సినిమా రావడంతో సంపూర్ణేష్ బాబు ఇక కొత్తగా మరతడాని అనిపిస్తోంది. ఇక సినిమా కంటెంట్ ఆ పాత్రను ఎంతవరకు ఎలివేట్ చేస్తుందో చూడాలి.

డేవిడ్ రెడ్డిలో రమ్యకృష్ణ ..

ఫస్ట్‌లుక్‌తో అంచనాలు పెంచిన మేకర్స్



మంచు మనోజ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా ‘డేవిడ్ రెడ్డి’లో రమ్యకృష్ణ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె పోషిస్తున్న ‘కమలా రెడ్డి’ పాత్రను పరిచయం చేస్తూ చిత్రబృందం మంగళవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. రమ్యకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ పోస్టర్‌ను రిలీజ్ చేయడం విశేషం.

పోస్టర్‌లో రమ్యకృష్ణ చాలా గంభీరంగా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. ఆమె పాత్ర సినిమాలో కీలకంగా ఉండబోతున్నట్లు లుక్ చూస్తే అర్థమవుతోంది. ఈ పోస్టర్‌ను మంచు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. రమ్యకృష్ణతో కలిసి నటించడం గౌరవంగా ఉందని పేర్కొన్నారు. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, పాత్రపై పట్టు అద్భుతమని ప్రశంసించారు.

ఇప్పటికే ఈ సినిమాలో ఉక్రెయిన్ మోడల్, నటి మరియా రియాబోషప్కా ‘క్లారా విట్‌మోర్’గా నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఆమె పాత్ర ప్రేమతో పాటు ప్రతీకారం, పోరాటంతో ముడిపడి ఉంటుందని చిత్రబృందం గతంలో తెలిపింది.‘డేవిడ్ రెడ్డి’కి హనుమా రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తున్నారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. 1897 నుంచి 1922 మధ్య కాలంలో కథ సాగనుంది. చరిత్ర నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు అంశాలు ఉండనున్నాయి.మంచు మనోజ్ సినీ ప్రయాణం 21 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గత ఏడాది ఆగస్టులో ఈ సినిమాను ప్రకటించారు. తన కెరీర్‌లో ఇది 21వ చిత్రమని అప్పట్లో వెల్లడించారు.

ఇది మా 20 ఏళ్ల ‘లవ్ అండ్ వార్’..

మరోసారి పెళ్లి ప్రమాణాలు చేసుకున్న సూర్య, జ్యోతిక!



ప్రేక్షకులు ఎంతగానో ఆరాధించే తారల జంట సూర్య, జ్యోతిక తమ 20వ వివాహ వార్షికోత్సవాన్ని వినూత్నంగా జరుపుకున్నారు. ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని వారు మరోసారి పెళ్లి ప్రమాణాలు చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక ఎంతో ఆత్మీయంగా జరిగింది.ఈ వేడుకకు సంబంధించిన ఒక అందమైన వీడియోను జ్యోతిక సోషల్ మీడియాలో పంచుకున్నారు. “మా 20 ఏళ్ల లవ్ అండ్ వార్‌కి ఇది సీక్వెల్“ అంటూ ఆమె వ్యాఖ్యానించారు.

“మాది పరిపూర్ణమైన వివాహం కాదు. ఎన్నో లోపాలు, సర్దుబాట్లు, అవగాహన, త్యాగాలు, నిస్వార్థమైన ప్రేమతో కూడిన బంధం ఇది“ అంటూ తన మనసులోని మాటలను పంచుకున్నారు.

ఈ వేడుకలో వారి పిల్లలు దియా, దేవ్ కూడా పాల్గొన్నారు. తల్లి జ్యోతిక చేయి పట్టుకుని కుమారుడు దేవ్ వేదిక వద్దకు నడిపించడం అందరినీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమానికి జ్యోతిక తెల్లని బ్రైడల్ గౌన్‌లో, సూర్య తెల్లని టక్సీడోలో మెరిసిపోయారు. సూర్య సోదరుడు, నటుడు కార్తీ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.

2006 సెప్టెంబర్ 11న వివాహం చేసుకున్న ఈ జంట, 1999లో ‘పూవెల్లం కెట్టుప్పార్‘ సినిమా సెట్‌లో మొదటిసారి కలుసుకున్నారు. ప్రస్తుతం ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

గణపతి నిమజ్జనంలో సల్మాన్ ఖాన్ హుషారు.. నవ్వుతూ కెమెరాలకు పోజులు



డు సల్మాన్ ఖాన్ తన సోదరుడు సోహైల్ ఖాన్ నివాసంలో నిర్వహించిన గణపతి నిమజ్జన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకలో ఆయన ఎంతో ఉత్సాహంగా, చిరునవ్వుతో కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు. మంగళవారం సాయంత్రం ముంబై బాంద్రా వెస్ట్‌లోని సోహైల్ ఇంటికి చేరుకున్న ఆయన, అక్కడ వేచి ఉన్న ఫోటోగ్రాఫర్లకు చిరునవ్వుతో పోజులిచ్చారు.

తలపాగా ధరించి, ప్రింటెడ్ జీన్స్, జాకెట్‌లో స్టైలిష్‌గా కనిపించిన సల్మాన్.. అక్కడ ఉన్న ఒక ఫోటోగ్రాఫర్‌ను చూసి సరదాగా నవ్వారు. అక్కడున్న ఒక చిన్నారితో పాటు ఆమె తల్లిదండ్రులతో కూడా ఆయన ముచ్చటించారు. గణపతికి హారతి ఇచ్చే క్రమంలో సల్మాన్ చిన్న పొరపాటు చేయగా, వెంటనే ఆయన సోదరి అర్పితా ఖాన్ దానిని సరిదిద్దారు. ఈ ఆసక్తికర దృశ్యం అక్కడున్న వారిని అలరించింది.ఖాన్ కుటుంబం ప్రతి ఏటా గణేశ్ చతుర్థి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తుంది. సల్మాన్ తండ్రి సలీం ఖాన్ ముస్లిం, తల్లి సుశీలా చరక్ (సల్మా) హిందూ, అలాగే సవతి తల్లి హెలెన్ క్రైస్తవ మతానికి చెందినవారు కావడంతో, ఈ కుటుంబం జరుపుకునే పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి. ఈ వేడుకల్లో సల్మాన్‌తో పాటు ఇలియా వంతూర్, నటుడు వరుణ్ శర్మ తదితరులు కూడా పాల్గొన్నారు. అనంతరం, సోహైల్ ఖాన్ నివాస ఆవరణలోనే ఏర్పాటు చేసిన ప్రత్యేక నీటి తొట్టిలో గణనాథుడి నిమజ్జనాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఖచ్చితంగా అమలు చేయాలి

కేంద్ర ప్రభుత్వ పథకాల పూర్తి స్థాయి అమలకు నిధులను సద్వినియోగం చేసుకోవాలి:

నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి

జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ100 శాతం నిధులను వినియోగించుకోవాలి

కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపడుతున్న పనులు నాణ్యతతో చేపట్టాలి

ప్రతిపాదనలు సకాలంలో సిద్ధం చేసి నిధుల వినియోగాన్ని వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలి : ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ

నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 16 (రిపబ్లిక్ న్యూస్)

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా చూడాలనీ, పథకాల అమలకు నిధులను సద్వినియోగం చేసుకోవాలనీ నంద్యాల పార్లమెంటు సభ్యులు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ (దిశ) సమావేశంలో నంద్యాల పార్లమెంటు సభ్యులు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ,జిల్లా పరిషత్ సీఈఓ ఆర్.సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సిఈవో సుబ్బారెడ్డి, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..జిల్లా పరిధిలో వివిధ శాఖల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు సాధించిన పురోగతి ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. విద్య, వైద్య రహదారులు, నీటి వనరులు, పశుసంవర్ధక శాఖ తదితర కీలక శాఖలు అమలు అవుతున్న కార్యక్రమాలను శాఖల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా చూడాలనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలు చేయడం, శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఇప్పటివరకు సాధించిన పురోగతి, నిర్దేశిత లక్ష్యాలు, ఇంకా పూర్తి కావాల్సిన పనులు, ఎదురవుతున్న సమస్యలు, పనుల జాప్యానికి గల కారణాలను చర్చించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు పురోగతిని ఎప్పటికప్పుడు అంచనా వేసి, అవసరమైన సరిదిద్దే చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి పనులు త్రైమాసిక సమీక్షల ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. పరస్పర సహకారంతో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి వీలవుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా శాఖలు



సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో నిరంతర పర్యవేక్షణ, సమర్థవంతమైన నిధుల వినియోగం, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లాలో సమగ్ర అభివృద్ధికి మరింత వేగం చేకూరేలా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించారు. జిల్లాను అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, భూ రికార్డులు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, సమగ్ర శిక్ష, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఆర్ఎంబి విద్యుత్, పౌర సరఫరాలు, స్కిల్ డెవలప్‌మెంట్, పరిశ్రమలు, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ తదితర 70కి పైగా శాఖలు, అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి జిల్లాకు మంజూరు అయ్యే నిధులను నిర్దేశిత గడువులోగా చేసుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద మొదటి త్రైమాసికంలో కేటాయించిన నిధుల్లో 82 శాతం వినియోగించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన నిధులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో వినియోగించేలా చర్యలు చేపట్టాలని సమగ్ర శిక్ష, గిరిజన సంక్షేమం తదితర శాఖలు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పీఎం సిరి పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాలు తదితర మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని అన్నారు. పీఎం– జన్మన్ కింద చేపడుతున్న రహదారులు, హాస్టళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, తదుపరి త్రైమాసిక సమీక్ష నాటికి నిర్దేశిత లక్ష్యాల మేరకు 100 శాతం పురోగతి సాధించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా నిరంతరం పర్యవేక్షించాలని, నిధుల వినియోగం, పనుల నాణ్యత, లక్ష్య సాధనలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు సంబంధించి నిధులు విడుదలకు అవసరమైన ప్రతిపాదనలను వివిధ శాఖల అధికారులు సకాలంలో సిద్ధం చేయాలన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధుల ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదన కూడా వీలైనంత త్వరగా అందజేయాలని తెలిపారు. నందికొట్కూరు మెడికల్ అండ్ హెల్త్ శాఖకు సంబంధించి ఇచ్చిన ఆరోపణపై సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనాథ శరణాలయాలు అంగన్వాడి కేంద్రాల పనితీరు మౌలిక వసతులు అందుతున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. గడివేముల నుంచి నందికొట్కూరు వెళ్లే మార్గంలో కె.సి కెనాల్ రోడ్డు మరమ్మత్తు పనులను త్వరగా తమ పూర్తి చేసి ప్రజలకు రహదారి అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలన్నారు.ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు మాట్లాడుతూ..ఆళ్లగడ్డ నియోజకవర్గం లో అమలు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతికి నిధుల సద్వినియోగం గురించి సంబంధిత శాఖల అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు.కేంద్ర ప్రభుత్వాలు పథకాలు నిధులు సద్వినియోగం ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలకు పూర్తిస్థాయిలో నిధులను వినియోగించి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధర్వంలో అమలవుతున్న ఏ బి ఐ పి, ఎన్ ఏ ఐ పి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం

రీచ్‌లు, స్టాక్ పాయింట్లపై నిరంతర నిఘా.. 80 వాహనాలు సీజ్ రూ.18.45 లక్షల జరిమానా

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16)

జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, ఓవర్‌చార్జింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్లను సంబంధిత ఆర్డీఓలు, ఇతర అధికారులు తరచూ తనిఖీ చేస్తూ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మాన్సూన్ నిషేధం అమల్లో ఉన్నందున ఇసుక రీచ్‌లలో తవ్వకాలు జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కర్నూలు, ఆదోని, పత్తికొండ ఆర్డీఓలను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా రీచ్‌లలోకి ప్రవేశించి తవ్వకాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

అక్రమ మైనింగ్, అక్రమ రవాణాతో పాటు వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేసే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక సరఫరాపై వినియోగదారుల నుంచి క్రమం తప్పకుండా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, ప్రజల్లో సానుకూల అభిప్రాయం మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలని గనుల శాఖ డీడీని ఆదేశించారు. 80 వాహనాలు సీజ్.. రూ.18.45 లక్షల జరిమానా గనుల శాఖ డీడీ నాగిని జిల్లాలో ఇప్పటికే అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై చర్యలు చేపట్టినట్లు కలెక్టర్‌కు వివరించారు. ఏప్రిల్ 2026 నుంచి ఇప్పటివరకు అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణాకు





పాల్పడిన 80 వాహనాలను సీజ్ చేసి రూ.18,45,360 జరిమానాను ప్రభుత్వానికి వసూలు చేసినట్లు తెలిపారు.

స్టాక్ యార్డుల్లో 87,531 మెట్రిక్ టన్నుల ఇసుక

జిల్లాలో ప్రస్తుతం ఐదు ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నాయని, మే 31 వరకు వాటి నిర్వహణ కొనసాగిందని తెలిపారు. మాన్సూన్ నిషేధం కారణంగా ప్రస్తుతం రీచ్‌లలో తవ్వకాలు నిలిపివేసినట్లు వివరించారు. కౌతాళం మండలంలోని మరలి–2, నడిచాగి, గుడికంబాలి రీచ్‌ల కాంట్రాక్ట్ గడువు జూన్ 24తో ముగిసిందన్నారు.

వర్షాకాలంలో ఇసుక డిమాండ్‌ను తీర్చేందుకు గంగవరం, నాగలదిన్నె, మరలి, గుడికంబాలి, నడిచాగి ప్రాంతాల్లో ఐదు మాన్సూన్ స్టాక్ యార్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో మొత్తం 2,13,170 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ చేయగా, జూన్ 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు 1,25,639 మెట్రిక్ టన్నులు వినియోగదారులకు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఐదు స్టాక్ యార్డుల్లో కలిపి 87,531 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు.

అక్టోబర్ 15 తర్వాత తవ్వకాలు

మాన్సూన్ నిషేధం ముగిసిన అనంతరం అక్టోబర్ 15 తర్వాత నందవరం మండలంలోని నాగలదిన్నె, గంగవరంజోహరాపురం రీచ్‌ల నుంచి ఇసుక తవ్వకాలు తిరిగి ప్రారంభమవుతాయని నాగిని తెలిపారు.

మరో 12.70 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకకు ప్రణాళిక

మే 31 వరకు జిల్లాలో ఐదు డిసిల్టేషన్ పాయింట్ల ద్వారా కేటాయించిన 7,31,925 మెట్రిక్ టన్నుల ఇసుకలో 7,31,466 మెట్రిక్ టన్నులు డిస్పాచ్ చేసినట్లు తెలిపారు.

అదనంగా 12.70 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి లైన్ డిపార్ట్‌మెంట్ల తనిఖీల అనంతరం రెండు నూతన రీచ్‌లను ఎంపిక చేసినట్లు వివరించారు. సి. బెళగల్ మండలంలోని పల్లెదొడ్డి, ఈర్లదిన్నె, ముడుమాల గ్రామాల పరిధిలో 28 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 6.30 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక, కే.సి. సింగవరం, కొత్తకోట గ్రామాల పరిధిలో మరో 28 హెక్టార్లలో 6,40,800 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్‌తో 37 కుటుంబాలకు ఆపన్నహస్తం

రూ.37.53 లక్షల ఆర్థిక సాయం.. మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16)

ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా కర్నూలుకు చెందిన 37 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.37,53,439 ఆర్థిక సాయాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ చెక్కుల రూపంలో అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వైద్య చికిత్సలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు వివిధ మొత్తాల్లో ఆర్థిక సహాయం అందించారు. కేతపల్లె అశోక్ కుమార్‌కు రూ.4 లక్షలు, నాగరకట్ట ఖలీల్ బాషాకు రూ.2,32,758, పుసులూరి రాజేష్‌కు రూ.10 లక్షలు, సూర్యవంశం లియోరా జ్యోసెలిన్‌కు రూ.3,57,155, ప్రకాష్ రావుకు రూ.1,25,000తో పాటు మిగిలిన లబ్ధిదారులకు కూడా మంజూరైన మొత్తాలకు సంబంధించిన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. సిఎంఆర్ఎఫ్, ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం అత్యవసర పరిస్థితుల్లో తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు తెలిపారు.

యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఓర్వకల్లులో భారీ పెట్టుబడులకు చర్యలు.. సెమీకండక్టర్, ఫుడ్‌పార్క్ పరిశ్రమలకు ప్రోత్సాహం: మంత్రి టీజీ భరత్

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 16)

యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తూ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదం లభించిందని, పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని వెల్లడించారు. ఈ పెట్టుబడులు కార్యరూపం దాల్చితే పరిశ్రమల ఏర్పాటుతో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు



అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

ఓర్వకల్లుపై ప్రత్యేక దృష్టి

కర్నూలు జిల్లా వనరులు, భౌగోళిక అనుకూలతలను సద్వినియోగం చేసుకుని ఓర్వకల్లు ప్రాంతానికి సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఐఎస్ఎం పాలసీ కింద అవసరమైన అనుమతులు, క్లియరెన్స్‌లు లభిస్తే ఓర్వకల్లులో సుమారు రూ.23 వేల కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. దీనివల్ల ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఓర్వకల్లులో పరిశ్రమ ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేశామని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ఉన్న విశ్వాసంతో రిలయన్స్ ప్రతినిధులతో చర్చలు జరిపి కర్నూలు జిల్లాలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించామని తెలిపారు. రిలయన్స్ ఆధ్వర్యంలో ఓర్వకల్లులో మరో ఫుడ్‌పార్క్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

కర్నూలు జిల్లాకు ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్లు కూడా అందుబాటులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పైలట్ శిక్షణ పొందాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాల కోసం ఎదురుచూడటంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

మహానంది మండలంలో వినాయక నిమజ్జనం వేడుకలు

మహానంది, సెప్టెంబర్ 16, రిపబ్లిక్ న్యూస్





మహానంది మండలంలో బుధవారం వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. మహానంది దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ముందుగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనానికి తరలించి స్థానిక అయ్యన్న నగర్ వద్ద ఉన్న తెలుగు గంగ కాలువలో నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానంది దేవస్థానం తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిమజ్జన వేడుకలు వైభవంగా జరిగాయి. గాజులపల్లె, బుక్కాపురం, గాజులపల్లి రైల్వే స్టేషన్, అబ్బీపురం తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాల వద్ద ఉన్న లడ్డు వేలం పాటలు పోటాపోటీగా జరిగాయి. నిమజ్జనం సందర్భంగా మహానంది సమీపంలోని తెలుగు గంగ కాలువ, గాజులపల్లె సమీపంలోని ఆంజనేయపురం వద్ద ఉన్న తెలుగు గంగ కాలువల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com